# CLASS - 3

## SEMESTER - 1


| S. No. | SUBJECT | Page No. |
|---|---|---|
| 1. | తెలుగు వికాసం - 3 | 1 - 60 |
| 2. | ENGLISH - BLOSSOMS - 3 | 61 - 125 |



**© Government of Andhra Pradesh, Amaravati**



*First Published 2020*

*New Impression - 2021, 2022, 2023, 2024, 2025, 2026*



**DISCLAIMER**

Any form of copying of the content, information and illustrations from this textbook is a punishable offence.

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published. Without a similar condition including this condition being imposed on the subsequent purchaser. The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.



This book has been printed on 70 GSM, SS Maplitho, Title Page 220 GSM, White Artcard.

**Published by Samagra Shiksha & SCERT - Government of Andhra Pradesh, Amaravati.**





https://amaravathiteacher.com

## మా తెలుగు తల్లి



మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

AP SCERT

Printed in India
at the A.P. Govt., Textbook Press,
Amaravati, Andhra Pradesh.


https://amaravathiteacher.com

# వందేమాతరం



వందేమాతరం!
సుజలాం సుఫలాం మలయజ శీతలాం,
సస్యశ్యామలాం మాతరం!
వందేమాతరం!

శుభ్రజ్యోత్స్న పులకితయామినీం,
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం,
సుఖదాం వరదాం మాతరం!
వందేమాతరం!

– బంకించంద్ర ఛటర్జీ

# Vande Mataram

**Vande Mataram!**
**Sujalam, suphalam, malayaja shitalam,**
**Shasyashyamalam, Mataram!**
**Vande Mataram!**
**Shubhrajyotsna pulakitayaminim,**
**Phullakusumita drumadala shobhinim,**
**Suhasinim sumadhura bhashinim,**
**Sukhadam varadam, Mataram!**
**Vande Mataram, Vande Mataram!**

**- Bankimchandra Chatterji**

AP SCERT

## జాతీయ జెండా రూపకర్త



పింగళి వెంకయ్యగారు 1876 ఆగస్టు 2న కృష్ణా జిల్లాలోని భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశానికి తగిన జాతీయ జెండా అవసరాన్ని గుర్తించిన పింగళి వెంకయ్య గారు అనేక నమూనాలను రూపొందించారు. 1921లో విజయవాడలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మహాత్మా గాంధీజీకి ఆయన జెండా నమూనాను సమర్పించారు. గాంధీజీ సూచనల మేరకు జెండాలో మార్పులు చేసి, త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు.


https://amaravathiteacher.com

# Our National Anthem | జాతీయ గీతం

Jana-gana-mana-adhinayaka jaya he
Bharata-bhagya-vidhata
Panjaba-Sindhu-Gujarata-Maratha
Dravida-Utkala-Banga
Vindhya-Himachala-Yamuna-Ganga
uchchala-jaladhi-taranga
Tava Subha name jage,
tava subha asisa mage,
gahe tava jaya-gatha.
Jana-gana-mangala-dayaka jaya he
Bharata-bhagya-vidhata.
Jaya he, Jaya he, Jaya he,
jaya jaya jaya jaya he.

- Rabindranath Tagore

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగా!
వింధ్య, హిమాచల, యమునా, గంగా!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ ఠాగూర్

# Pledge | ప్రతిజ్ఞ

"India is my country. All Indians are my brothers and sisters.
I love my country and I am proud of its rich and varied heritage.

I shall always strive to be worthy of it.

I shall give my parents, teachers and all elders respect,
and treat everyone with courtesy. I shall be kind to animals.

To my country and my people, I pledge my devotion.
In their well-being and prosperity alone lies my happiness."

- Pydimarri Venkata Subba Rao

"భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం."

– పైడిమర్రి వెంకట సుబ్బారావు

AP SCERT


https://amaravathiteacher.com

## NEP-2020 మరియు NCF-SE-2023లో భాషా విద్య దృష్టికోణం

భాషావిద్య పిల్లల మేధస్సు, భావప్రకటన, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధికి మౌలిక ఆధారం. భాష ద్వారా పిల్లలు వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను అలవర్చుకొని తమ ఆలోచనలు స్పష్టంగా వ్యక్తపరచగలుగుతారు.

NEP–2020 ప్రకారం భాషాభ్యసనం పిల్లల్లో సమర్థవంతమైన సంభాషణ సామర్థ్యాన్ని, సృజనాత్మక ఆలోచనను, పఠన–లేఖన నైపుణ్యాలను పెంపొందిస్తుంది. బహుభాషా విద్య పిల్లల ఆలోచనా శక్తిని విస్తరించి, భిన్న సంస్కృతులను గౌరవించే దృక్పథాన్ని పెంచుతుంది. దీనివల్ల పిల్లలకు తమ స్వీయ గుర్తింపు, సమాజంతో అనుబంధ భావన, సాంస్కృతిక విలువల పట్ల ఆదరణ ఏర్పడుతుంది. భాషా విద్య పిల్లల్లో విమర్శనాత్మక ఆలోచనా శక్తిని, సమస్యల పరిష్కార సామర్థ్యాన్ని, స్వయంగా నేర్చుకునే నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుంది. భాష ద్వారా కథలు, కవితలు, సంభాషణలు నేర్చుకోవడం పిల్లలలో సృజనాత్మకతను ప్రోత్సహిస్తుంది.

AP SCERT

### గాంధీజీ తలిస్మాన్ (ఆత్మపరిశీలన సూత్రం)



నేను మీకు ఒక తలిస్మాన్ ఇస్తాను. మీరు ఎప్పుడైనా సందిగ్ధంలో ఉన్నప్పుడు లేదా మీ స్వార్థం అధికమైనపుడు ఈ పరీక్షను అమలు చేయండి:

మీరు చూసిన అత్యంత పేదవాడు, అత్యంత బలహీనుడైన వ్యక్తి ముఖాన్ని గుర్తు చేసుకొని, మీరు తీసుకొనే నిర్ణయం ఆ వ్యక్తికి ఏమైనా ఉపయోగపడుతుందా? అని మీకు మీరే ప్రశ్నించుకోండి. దీని ద్వారా అతనికి ఏదైనా లాభం కలుగుతుందా? తన జీవితం, తన విధిపై అతనికి మళ్లీ నియంత్రణ పొందే అవకాశం కలుగుతుందా? మరో మాటలో చెప్పాలంటే, ఆ నిర్ణయం ఆకలితో, పేదరికంలో ఉన్న కోట్లాది ప్రజలకు స్వరాజ్యం వైపు దారి చూపుతుందా?

ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చినప్పుడు, మీ సందేహాలు తీరిపోతాయి మరియు మీ స్వార్థం కరిగిపోతుంది.





https://amaravathiteacher.com

# పాఠ్య ప్రణాళిక లక్ష్యాలు

భాష అనేది కేవలం పదాలు లేదా వ్యాకరణ నియమాల సమాహారం మాత్రమే కాదు. అది భావ వ్యక్తీకరణకు, ఆలోచనల వికాసానికి కీలకమైన సాధనం. విద్యార్థులు భాషను స్పష్టంగా, సహజంగా ఉపయోగించగలిగినప్పుడే నిజమైన భాషా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది. అందుకే భాషా బోధనలో విద్యాలక్ష్యాలు, సామర్థ్యాలు పరస్పర సంబంధంతో, అనుసంధానంగా ఉండాలి. భాష అభ్యసనానికి సమగ్ర విధానం అవసరమవుతుంది. విద్యలో సన్నాహక దశ కీలకమైనది. ఈ దశకు అవసరమైన విద్యా ప్రణాళిక లక్ష్యాలను జాతీయ విద్యా ప్రణాళిక చట్రాలు నిర్దేశించాయి.

**CG-1 :** మౌఖిక భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం. విషయాన్ని స్పష్టంగా అర్థంచేసుకుని, అర్థవంతమైన వాక్యాలతో ఆలోచనాత్మకంగా, సమగ్రంగా వ్యక్తీకరించడం.

1.1 : వివిధ సందర్భాల్లో సులభంగా, అర్థవంతంగా సంభాషించగలగడం.

1.2 : తరగతిలో చదివిన పాఠ్యాంశాల నుంచి కీలక అంశాలను సంక్షిప్తంగా వ్యక్తీకరించడం.

1.3 : మౌఖిక ప్రదర్శనలు (చూడండి – చెప్పండి, కార్యక్రమాలలో అతిథులను ఆహ్వానించడం, సంక్షిప్త ప్రసంగాలు మరియు తరగతి చర్చలు) చేయగలగడం.

**CG-2 :** పరిచిత, అపరిచిత రచనలను (వచనం, గేయం, కవిత) చదివి అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడం.

2.1 : వివిధ రచనలను అర్థం చేసుకోవడానికి, ఊహించడం, అంచనా వేయడం, దృశ్యీకరణ (Visualisation) వంటి విభిన్న అవగాహనా వ్యూహాలను అమలుచేయడం.

2.2 : కీలక అంశాలను అర్థం చేసుకోవడం మరియు సారాంశాన్ని గ్రహించడం.

**CG-3 :** అర్థం చేసుకున్న విషయాలను మరియు అనుభవాలను వ్యక్తపరచడానికి సరళమైన, అర్థవంతమైన వాక్యాలను రాయగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం.

3.1 : వాక్యాలను క్రమంలో రాయడం, శీర్షికలు/ఉపశీర్షికలను గుర్తించడం, ప్రారంభం మరియు ముగింపును తెలుసుకోవడం, పేరాలను రూపొందించడం వంటి రచనా వ్యూహాలను ఉపయోగించడం.

3.2 : ఇచ్చిన అంశం లేదా పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత తమ అవగాహనను, ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచే పేరాలను రాయడం.

3.3 : ఇచ్చిన సమాచారంతో పోస్టర్లు, ఆహ్వాన పత్రాలు, సరళమైన కవితలు, కథలు మరియు సంభాషణలను రూపొందించడం.

3.4 : రచనలో తగిన వ్యాకరణం, సరైన వాక్య నిర్మాణాన్ని ఉపయోగించడం.

**CG-4 :** వివిధ వనరుల ద్వారా ఇంటి మరియు పాఠశాల అనుభవాలకు సంబంధించిన అంశాలలో మరింత విస్తృతమైన పదసంపదను సంపాదించడం.

4.1 : పదాల అర్థాలను చర్చిస్తూ, వివిధ రకాల రచనలను చదవడం ద్వారా పదసంపదను అభివృద్ధి చేయడం.

4.2 : వివిధ రకాల పాఠ్యాంశాలు లేదా ఇతర విషయాలను వినడం మరియు చదవడం ద్వారా పదాల అర్థాలను చర్చించి, పదసంపదను అభివృద్ధి చేయడం.

**CG-5 :** చదవడంలో ఆసక్తి మరియు అభిరుచులను అభివృద్ధి చేయడం.

5.1 : ఇంట్లో చదవడానికి గ్రంథాలయం నుండి క్రమం తప్పకుండా పుస్తకాలను తీసుకోవడం.

5.2 : గ్రంథాలయంలోని పుస్తకాలను చదవడంలో ఆసక్తిని ప్రదర్శించడం.

AP SCERT



https://amaravathiteacher.com

# ఆశించిన అభ్యసన ఫలితాలు

1. వినడం, ఆలోచించి మాట్లాడడం

- విన్న, చూసిన, చదివిన అంశాలను క్రమపద్ధతిలో సొంతమాటల్లో చెప్పాలి.
- చర్చల్లో స్వేచ్ఛగా పాల్గొని తమ అభిప్రాయాలు చెప్పాలి.
- గేయాలు, పాటలు, కథలు, సంభాషణలు, చిత్రాలు, పాత్రలు మొదలైన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడాలి, ప్రశ్నించాలి, చర్చించాలి.
- తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను, సూక్ష్మంగా పరిశీలించిన అంశాలను మౌఖికంగా వ్యక్తీకరించాలి.

2. చదవడం, వ్యక్తపరచడం

- గేయం, కథ, సంభాషణ, కథనం, దరఖాస్తు, ఆత్మకథ, వ్యాసం, పద్యం వంటి ప్రక్రియా రూపాలు ధారాళంగా చదవాలి. వాటి గురించి సంభాషించాలి, రాయాలి.
- చదివిన అంశాల గురించి తమ అభిప్రాయాలను సొంత మాటల్లో రాయాలి.
- పాఠ్య పుస్తకాలతో ఇతర రచనా సామగ్రి (వార్తా పత్రికలు, సమాచార పట్టికలు, కార్యక్రమ నివేదికలు, బాలసాహిత్యం, ప్రకటనలు) వంటివి చదవాలి. వాటి గురించి మాట్లాడాలి.
- తమ పరిసరాలలో జరిగిన సంఘటనలను, సూక్ష్మ పరిశీలన చేసిన అంశాలపై ప్రతిస్పందనలను రాతపూర్వకంగా వ్యక్తీకరించాలి.

3. పదజాలం

- నూతన పదాలను సందర్భోచితంగా సొంత వాక్యాలలో ఉపయోగించాలి.
- సందర్భాన్ని బట్టి అర్థాలను, నిఘంటువు ద్వారా తెలుసుకొని అర్థవంతంగా పదాలను వాక్యాలలో ఉపయోగించాలి.
- భాషా క్రీడల ద్వారా సందర్భోచితంగా పదాలను రాయాలి.

4. స్వీయరచన

- విన్న, చదివిన, తెలిసిన అంశాల గురించి సొంతంగా రాయాలి.
- పాఠ్యాంశాల్లో పాత్రల గురించి, స్థలాల గురించి సంఘటనల గురించి సారాంశాలు మొదలైనవాటిని సొంత మాటల్లో రాయాలి.
- స్థాయికి తగ్గ విషయాలు, వృత్తులు, కథలకు సంబంధించిన పదాలను తెలుసుకొని సందర్భోచితంగా రచనల్లో ఉపయోగించాలి.
- ఊహించి రాయడం, సందర్భానికి తగినట్లుగా తమ అనుభవాలను రాయడం, చూసిన సంఘటలను, పండుగలను గురించి సొంత మాటల్లో రాయాలి.

5. సృజనాత్మకత

- గేయాలను, కథలను పొడిగించాలి. కథను ఊహించి రాయడం, లేఖ, సంభాషణ మొదలైనవాటిని రాయాలి.
- గేయాలను రాగయుక్తంగా పాడాలి. కథలోని పాత్రలను అభినయం చేయాలి.
- ఆహ్వాన పత్రాలు, ప్రకటన బోర్డులు, అభినందన పత్రాలు తయారు చేయాలి. మాస్కులు తయారు చేసుకుని కథలను చెప్పాలి.

6. ప్రశంస

- ఇతర రచనలలోని భాషను, ఇతరుల ఆలోచనలను, భావోద్వేగాలను, సంస్కృతి సంప్రదాయాలను, భాషాశైలిని గౌరవించగలగాలి. ఇతరులు చేసిన మంచి పనులను, వారి విజయాలను అభినందించాలి.

7. భాషాంశాలు

- భాషా వ్యాకరణాంశాలు (నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, క్రియ, కాలం, విభక్తి, అవ్యయం మొదలైనవి) గుర్తించాలి. వాక్య నిర్మాణం చేయాలి.
- తమ రచనలో విరామచిహ్నాలను ఉపయోగించి (పూర్ణ విరామం, స్వల్ప విరామం) రాయాలి.
- వ్యాకరణ సూత్రాలను కంఠస్థం చేయకుండా భాషా నియమాలను, వాక్య నిర్మాణాన్ని పరిశీలించి అవగాహన చేసుకోవాలి.
- పారిభాషిక పదాలను తెలుసుకొని ఉపయోగించాలి.

AP SCERT


https://amaravathiteacher.com

# తెలుగు వికాసం - 3వ తరగతి

## సెమిస్టర్ - 1

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| | సంసిద్ధత | (సంసిద్ధత పుస్తకం చూడండి) | | జూన్ | |
| 1. | తెలుగు తల్లి | దేశభక్తి | గేయం | జూలై | 1-11 |
| 2. | మర్యాద చేద్దాం | హాస్యం | కథ | జూలై | 12-22 |
| 3. | మంచి బాలుడు | సహానుభూతి | గేయకథ | ఆగష్టు | 23-35 |
| 4. | నా బాల్యం | కళలు | ఆత్మకథ | సెప్టెంబరు | 36-46 |
| 5. | పొడుపు-విడుపు | భాషాభిరుచి | సంభాషణ | అక్టోబరు | 47-59 |
| 6. | భావనా పటం | | | | 60 |


AP SCERT

N8W3E9
Teacher Corner

U7Z5W5
Student Corner



https://amaravathiteacher.com

# 1 తెలుగు తల్లి

D1C4N3

## అభ్యసన ఫలితాలు

- గేయాన్ని లయబద్ధంగా అభినయంతో పాడగలరు. (CG1)
- గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలరు. (CG2)
- ఇచ్చిన గేయ పాదాలను సొంతంగా పొడిగించగలరు. విరామ చిహ్నాలను పాటించగలరు. (CG3)
- గేయంలోని ప్రాస పదాలను గుర్తిస్తారు. వివిధ సందర్భాలలో వినియోగించగలరు. (CG4)
- ఆధారాలతో పట్టికలు పూరించగలరు. (CG4)
- తెలుగు భాష గొప్పతనం గురించి తెలుసుకుంటారు. గ్రంథాలయ పుస్తకాల ద్వారా ఇతర సమాచారాన్ని తెలుసుకుంటారు. (CG5)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. పాఠశాలలో ఏం జరుగుతున్నది? ఎవరెవరు ఏం చేస్తున్నారు?
3. మీరెప్పుడైనా పాఠశాలలో జరిగే ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొన్నారా? చెప్పండి.

**పిల్లలూ! పై చిత్రం ఆధారంగా పదాలు రాయండి.**

__________ __________ __________ __________ __________

## కవి పరిచయం



**శ్రీరంగం శ్రీనివాసరావు** (30.4.1910 - 15.6.1983)

‘శ్రీశ్రీ’గా ప్రసిద్ధి చెందిన శ్రీరంగం శ్రీనివాసరావు మహాకవి, అభ్యుదయ యుగకర్త, కథకులు, నాటకకర్త, విమర్శకులు, అనువాదకులు. ‘మహాప్రస్థానం’ తెలుగు కవిత్వాన్ని ఒక మలుపు తిప్పిన రచన. ‘మరో ప్రస్థానం’, ‘ఖడ్గసృష్టి’, ఆయన ఇతర రచనలు. ‘అనంతం’ వారి స్వీయ చరిత్ర.



https://amaravathiteacher.com

# తెలుగు తల్లి



AP SCERT



AP SCERT

అదెవో తెలుగుతల్లి
అందాల నిండు జాబిల్లి

ఆనందాల కల్పవల్లి
అదే నీ తెలుగుతల్లి

పదవోయి తెలుగోడా
అదె నీ తెలుగు మేడ

సంకెళ్ళు లేని నేల
సంతోష చంద్రశాల

కనవోయ్ తెనుంగు రేడా
అదె నీ అనుంగు నేల

అదిగో సుదూర నేల
చనవోయ్ తెలుగు వీరా!

కదలవోయ్ ఆంధ్ర కుమారా
నిద్ర వదలవోయ్ నవ యుగం

నిర్మింపగ సాగవోయ్
కదలవోయ్ ఆంధ్ర కుమారా!

పదవోయి నిర్భయంగా
పదవోయి నిశ్చయంగా!



https://amaravathiteacher.com

## పదాలు - అర్థాలు

| | | | |
|---|---|---|---|
| కల్పవల్లి | = కోరిన కోర్కెలు తీర్చేది | అనుంగు | = ప్రియమైన |
| జాబిల్లి | = చందమామ | సుదూరం | = చాలా దూరం |
| తెనుంగు | = తెలుగు | చనవోయ్ | = వెళ్ళవోయి |
| చంద్రశాల | = చలువరాతి మేడ | నవ యుగం | = కొత్త కాలం |
| కనవోయి | = చూడవోయి | నిర్భయంగా | = భయం లేకుండా |
| రేడు | = రాజు | నిశ్చయంగా | = నమ్మకంగా, తప్పనిసరిగా |

### గేయ సారాంశం

మన తెలుగు తల్లి అందమైన నిండు చందమామ వంటిది. మనం కోరిన కోరికలు తీర్చి, ఆనందాల నిచ్చే మన తెలుగుతల్లి.

ఓ తెలుగువాడా! ముందుకు నడు. ఈ తెలుగు నేల అందమైన మేడ వంటిది. ఇది స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల నిచ్చే చక్కని నేల. సంతోషాలనిచ్చే చలువరాతి మేడ వంటిది మన తెలుగు నేల. అదే నీ ప్రియమైన నేల.

ఈ తెలుగు నేల విశాలమైనది. ఓ తెలుగు వీరుడా! కొత్తలోకం నిర్మించడానికి నడుం బిగించి ముందుకు సాగిపో. భయం లేకుండా ముందుకు వెళ్ళు. నీదే విజయం.

AP SCERT

### ఇవి చేయండి



## వినడం - ఆలోచించి మాట్లాడటం



1. గేయాన్ని రాగ యుక్తంగా పాడండి. అభినయం చేయండి.
2. ఈ గేయం ఎవరిని గురించి చెబుతుందో చెప్పండి.
3. తెలుగు తల్లిని గూర్చి కవి ఏమని వివరించారో చెప్పండి.
4. తెలుగు తల్లిని అందాల నిండు జాబిల్లి అన్నారు గదా! నిండు జాబిల్లిని చూస్తే మీకు ఏమనిపిస్తుందో చెప్పండి.



https://amaravathiteacher.com

## చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది వాక్యాలకు సమాన అర్థాన్నిచ్చే గేయ పాదాలను, గేయంలో గుర్తించి, గీత గీసి, కింది గీతలలో రాయండి.**

1. అందమైన నిండు చందమామ ____________________
2. తెలుగువాడా! ముందుకు నడు. ____________________
3. అదే నీ ప్రియమైన నేల ____________________
4. భయం లేకుండా ముందుకు వెళ్ళు ____________________

**ఆ) గేయం ఆధారంగా కింది పదాలను జతపరిచి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | ఆనందాల | తెలుగు మేడ | 1. ఆనందాల కల్పవల్లి |
| 2. | సంతోష | కల్పవల్లి | 2. ________ |
| 3. | అందాల | ఆంధ్రకుమారా | 3. ________ |
| 4. | అదె నీ | నిండు జాబిల్లి | 4. ________ |
| 5. | కదలవోయ్ | చంద్రశాల | 5. ________ |

**ఇ) కింది వాక్యాన్ని చదవండి. గేయం ఆధారంగా సరైన జవాబును గుర్తించి ఖాళీలో రాయండి.**

1. అదిగో సుదూర నేల ________ తెలుగు వీర. (        )

అ) పదవోయి ఆ) కదలవోయ్ ఇ) చనవోయ్ ఈ) వదలవోయ్

AP SCERT

## పదజాలం

**అ) గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1. రాత్రికి రేడు జాబిల్లి.

జ. రేడు = ________

2. పొట్టకూటి కోసం కొందరు సుదూర ప్రాంతాల నుండి వస్తుంటారు.

జ. సుదూరం = ____________





https://amaravathiteacher.com

**ఆ) కింది ఆధారాలతో గళ్ళ నుడికట్టుని పూరించండి.**

1. మన మాతృభాష.
2. ఉపకారం
3. చదువు చెప్పేవాడు
4. తీగలు
5. సోదరి

| | | | | |
|---|---|---|---|---|
| 1 | | తె | | |
| 2 | | లు | | |
| 3 | | గు | | |
| 4 | | త | | |
| 5 | | ల్లి | | |

1. ____________
2. ____________
3. ____________
4. ____________
5. ____________

## స్వీయరచన

1. కవి తెలుగు తల్లిని వేటితో పోల్చారు?
2. తెలుగు తల్లిని గురించి కవి ఏమి చెప్పారో రెండు వాక్యాలు రాయండి.
3. కవి తెలుగు తల్లి గురించి చెప్పారు కదా! మరి మీరు మీ కన్నతల్లి గురించి రెండు వాక్యాలు రాయండి.
4. తెలుగు నేల సంతోషాన్నిచ్చేదని కవి అన్నారు కదా ! మరి మీకు సంతోషాన్నిచ్చే సందర్భాలు రాయండి.
5. మన మాతృభాష గురించి రాయండి.
6. కవి తెలుగుతల్లిని అందాల నిండు జాబిల్లితో పోల్చారు కదా! నిండు చందమామ గురించి నాలుగు వాక్యాలు రాయండి.

## సృజనాత్మకత

**కింది చుక్కలను కలిపి చిత్రం గీయండి. రంగులు వేయండి.**



## ప్రశంస

**మీ మిత్రుడు తెలుగు భాషను చాలా ఇష్టపడతాడు. అతను తెలుగు పదాలను స్పష్టంగా పలుకుతాడు. అతనిని ఎలా అభినందిస్తారో చెప్పండి.**

AP SCERT



https://amaravathiteacher.com



## భాషాంశాలు




**అ) కింది వాక్యాలు చదవండి.**

1. తేజ బడికి వెళ్ళాడు.
2. నేను రేపు సినిమాకు వెళ్తాను.
3. మా తోట చాలా అందంగా ఉంటుంది.

పై వాక్యాల చివర చుక్క [.] గుర్తు ఉంది కదా! ఇలా వాక్యం చివరన ఉంచే చుక్క [.] ను వాక్యాంతబిందువు (పూర్ణ విరామం) అంటారు. దీన్ని ఆంగ్లంలో "ఫుల్‌స్టాప్" అంటారు. ఈ పూర్ణ విరామ బిందువు ఉంటే ఆ వాక్యం అక్కడికి పూర్తి అయింది అని అర్థం.

**ఆ) కింది పేరా చదవండి. పూర్ణవిరామాన్ని సరైన చోట ఉంచండి.**

ఒక అడవిలో కుందేలు ఉంది అది ఆడుకుంటూ కాలుజారి పడింది దాని కాలికి దెబ్బతగిలింది కదలలేక ఏడ్చింది కోతి వచ్చింది కుందేలును ఆసుపత్రికి తీసుకొని పోయింది ఆసుపత్రిలో కట్టుకట్టారు రెండూ కలిసి ఆనందంగా ఇంటికి వెళ్ళాయి

**ఇ) కింది వాక్యాలను చదవండి. పదాలమధ్య ఉన్న గుర్తును గమనించండి.**

తోటలో జామ చెట్లు, సపోట చెట్లు, నారింజ చెట్లు, మామిడిచెట్లు ఉన్నాయి.

శశి, వాసవి బజారుకి వెళ్ళి మల్లెపూలు, గులాబీపూలు, బంతిపూలు కొన్నారు.

ఉదయ్, మాధురి పాఠశాలకు వెళ్ళి కథలు, పాటలు నేర్చుకున్నారు.

పై వాక్యాలను చదివేటపుడు కొన్ని చోట్ల కొద్దిగా ఆపి చదువుతాం కదా! అలా ఆపి చదవటాన్ని స్వల్ప విరామం అంటారు. అలా స్వల్ప విరామం ఇచ్చే చోట [,] గుర్తు ఉంది కదా! దీన్ని స్వల్ప విరామచిహ్నం అంటారు. ఆంగ్లంలో 'కామా' అంటారు.




AP SCERT



https://amaravathiteacher.com

ఈ) కింది పేరాను చదవండి. స్వల్ప విరామ చిహ్నాన్ని (కామాను) సరైన చోట ఉంచండి.

ఒక చెరువులో కప్పలు చేపలు తామరపూలు కలువపూలు ఉన్నాయి. అక్కడికి జయ జలజ రాకేష్ వెళ్ళారు. తామరపూలను కలువపూలను చూసి ఆనందించారు. ఆ పూలను కోసి తన స్నేహితులైన వాసంతి మీరావలి శర్వాణిలకు ఇచ్చారు.

కింది ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

1) కింది వాక్యం చదివి, సరైన పదంతో ఖాళీని పూరించండి.

నేను వాక్యాంత బిందువును. వాక్యం ________ న ఉంటాను. (    )

అ) ముందు ఆ) మధ్య ఇ) పైన ఈ) చివర

2) కింది వానిలో కామా గుర్తును గుర్తించండి. (    )

అ) .   ఆ) ,   ఇ) ?   ఈ) !



## ప్రాజెక్టు పని

పాఠశాల గ్రంథాలయం నుండి కథల పుస్తకం తీసుకుని అందులోని అచ్చులతో మొదలయ్యే పదాల పట్టికలను తయారు చేయండి. ప్రదర్శించండి.



## దీనిని కూడా తెలుసుకోండి

### తెలుగు భాష గొప్పతనం

పిల్లలూ...

తెలుగు మన మాతృభాష. అంటే మనం మాట్లాడే భాష. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో తెలుగు 12వ స్థానంలో ఉంది. తెలుగు భాషను 'ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే మన తెలుగు భాష వలెనే ఇటలీ భాష కూడా అచ్చుతో అంతమయ్యే భాష. దీని ఉచ్చారణ మృదువుగా, లయబద్ధంగా ఉంటుంది. తెలుగు లిపి అందంగా ఉంటుంది.

ఇతర భాషల గురించి మరింత సమాచారం గ్రంథాలయ పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి తెలుసుకోండి.

AP SCERT



https://amaravathiteacher.com




# తల్లీ భారతి వందనము



పల్లవి : తల్లీ భారతి వందనము
నీ ఇల్లే మా నందనము
మేమంతా నీ పిల్లలమూ
నీ చల్లని ఒడిలో మల్లెలమూ

॥తల్లీ భారతి॥

చరణం: తల్లిదండ్రులను గురువులను
ఎల్లవేళలా కొలిచెదమమ్మా
చదువులు బాగా చదివెదమమ్మా
జాతి గౌరవం పెంచెదమమ్మా

॥తల్లీ భారతి॥

చరణం: కుల మత భేదం మరిచెదము
కలతలు మాని మెలిగెదము
మానవులంతా సమానమంటూ
మమతను సమతను పంచెదము

॥తల్లీ భారతి॥

చరణం: తెలుగు జాతికి అభ్యుదయం
నవ భారతికి నవోదయం
భావి పౌరులం మనం మనం
భారత జనులకు జయం జయం

॥తల్లీ భారతి॥

AP SCERT

## కవి పరిచయం

**దాశరథి కృష్ణమాచార్య** (22.7.1925 – 5.11.1987)

నిజాం నిరంకుశత్వం మీద ధిక్కార స్వరం వినిపించిన కవి. నిజాం రాచరికం నుంచి తెలంగాణ విమోచనకు మేలుకొలుపు పాడినవారు. పద్యాన్ని, పాటని కూడా సమానంగా నిర్వహించిన కవి. 'అగ్నిధార', 'రుద్రవీణ', 'మహాంధ్రోదయం', 'తిమిరంతో సమరం' మొదలైనవి ఆయన రచనలు. 'యాత్రాస్మృతి' వీరి స్వీయ చరిత్ర. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్థాన కవిగా ఉన్నారు.




https://amaravathiteacher.com

## చదువుదాం

# స్వాతంత్ర్య కాంక్ష



తాతయ్యా! రేపు మా బడిలో జెండా ఎగుర వేస్తాం. రేపు స్వాతంత్ర్య దినోత్సవం తెలుసా! అవును. మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు. చాలా ఏళ్ల క్రితం మనకి స్వాతంత్ర్యం లేదు, అంటే మనకు నచ్చినట్టు చదువుకోవడం, మనకు నచ్చినట్లు ఉద్యోగాలు చేయడం, నచ్చినట్లు పంటలు పండించుకోవడం లేవన్నమాట. ఎందరో దేశభక్తులు తమ జీవితాలను ఈ దేశం కోసం అర్పించారు. వారి త్యాగఫలమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు అని తెలుసుకో. తాతయ్యా! మాకు, దేశం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తుల గురించి చెప్పవా? తప్పకుండా చెప్తాను పిల్లలూ! భగత్ సింగ్ బాల్యంలో జరిగిన సంఘటన గురించి చెబుతాను వినండి పిల్లలూ! భగత్ సింగ్‌కు కూడా అప్పుడు మీలానే ఎనిమిదేళ్లు.

ఒకరోజు భగత్ సింగ్‌ను వాళ్ల నాన్న పొలానికి తీసుకెళ్లాడట. భగత్ సింగ్‌ను గట్టుమీద కూర్చోబెట్టి పొలంలో విత్తనాలు చల్లుతున్నాడు వాళ్ళ నాన్న. అది చూసిన భగత్ సింగ్ నాన్నా విత్తనాలు చల్లితే ఏమవుతుంది? అని అడిగాడు. మనం గోధుమ విత్తనాలు చల్లితే గోధుమ మొక్కలు వస్తాయి అని బదులు చెప్పాడు వాళ్ళ నాన్న. చిన్ననాటి నుండే దేశంపై ప్రేమను పెంచుకున్న భగత్ సింగ్ తన తండ్రిని 'మరి అందరికీ దేశం మీద ఇష్టం రావాలంటే ఏం చేయాలి?' అని అడిగాడు. తన కుమారునికి దేశం మీద ఉన్న ప్రేమను చూసి మురిసిపోయాడు భగత్ సింగ్ తండ్రి. అందరికీ దేశాన్ని ప్రేమించమని చెప్పాలి. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం కోసం పోరాడమని చెప్పాలన్నాడు. అంటే ఈ మాటలు దేశభక్తి విత్తనాలు అన్నమాట అని అన్నాడు భగత్ సింగ్. నవ్వుతూ తలుపాడు భగత్ సింగ్ తండ్రి. ఈ సంఘటనను విన్నారు కదా పిల్లలు! మనమంతా దేశం పట్ల అభిమానం కలిగి ఉండాలి. మన భారతదేశం బాగుండాలని కోరుకోవాలి. దానికోసం మనం ఎన్నో మంచి పనులు చేయాలన్న మాట. మనం మంచి పౌరులుగా ఉండటమే దేశభక్తి.

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1. అందాల తెలుగు మేడ ఏది? (    )

అ) తెలుగు తల్లి    ఆ) తెలుగు నేల    ఇ) తెలుగు జాతి    ఈ) తెలుగు భాష

2. తెలుగు తల్లి గేయంలోని ప్రాస పదాలను గుర్తించి రాయండి.

కల్పవల్లి, ________, ________, ________, ________, ________.

3. కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఒక అడవిలో పెద్ద ఏనుగు ఉంది. అది తోటి జంతువులతో చాలా సరదాగా ఉంటుంది. తన తొండంతో నీళ్ళను అందరిపై చల్లుతుంది. తోటి జంతువులు కూడా ఆనందించేవి. తన మిత్రుడైన కోతి ఏనుగుకు అరటి పండ్లు ఇచ్చేది. ఇలా జంతువులన్నీ కలసిమెలసి ఉండేవి.

i. పేరా ఆధారంగా ఏనుగు తన తొండంతో ఏం చేస్తుంది?

________________________________________

ii. ఏనుగు అరటి పండ్లతో పాటు వేటిని ఇష్టంగా తింటుంది. (    )

అ) అరటి, పనస    ఆ) చెరుకు, వెలగ పండ్లు    ఇ) జామ, మామిడి    ఈ) అనస, పనస

4. నిండు చందమామను చూస్తే మీకు ఏమనిపిస్తుందో ఊహించి రాయండి?

________________________________________

________________________________________

5. మన జెండా చిత్రాన్ని గీసి, రంగులు వేయండి?

6. తెలుగుతల్లిని మనం ఎలా గౌరవించాలని కవి ఆశించాడు?

________________________________________

________________________________________

________________________________________

7. తెలుగుతల్లిని నీవు ఎలా గౌరవిస్తావో గేయ రూపంలో గాని, కథ రూపంలో గాని చెప్పండి.

AP SCERT



https://amaravathiteacher.com

# 2 మర్యాద చేద్దాం

S2U4L8

## అభ్యసన ఫలితాలు

- హాస్యకథను చదివి సొంత మాటల్లో చెప్పగలరు. (CG1)
- పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు చెప్పగలరు. రాయగలరు. (CG2)
- పదాలకు అర్థాలు తెలుసుకొని నూతన వాక్యాలు చెప్పగలరు. రాయగలరు. (CG4)
- ఆధారాలతో పట్టికలు పూరించగలరు. (CG4)
- గురుకులాలను గురించి తెలుసుకుంటారు. అదనపు సమాచారాన్ని గ్రంథాలయ పుస్తకాల ద్వారా తెలుసుకుంటారు. (CG5)
- ప్రశ్నార్థకం (?), ఆశ్చర్యార్థకాలను (!) తెలుసుకొని వినియోగించగలరు. (CG3)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



AP SCERT

**పిల్లలూ! చిత్రం ఆధారంగా పదాలు రాయండి.**

1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలోని వారు చేస్తున్న పనులు సరైనవేనా! ఎందుకు?
3. ఇలాంటి సంఘటనలు మీరెప్పుడైనా చూశారా! వాటి గురించి మాట్లాడండి.

______________ ______________ ______________

______________ ______________ ______________



https://amaravathiteacher.com

# మర్యాద చేద్దాం

పూర్వం కళింగ రాజ్యంలో పరమానందయ్య అనే పండితుడు ఉండేవాడు. ఆయనకి పన్నెండు మంది శిష్యులు. వారు చాలా అమాయకులు. వయసు పెరిగినా వారికి బుద్ధి పెరగలేదు. వారు చేసే పనులు కోపంతో పాటు నవ్వూ తెప్పిస్తుంటాయి.



ఒకరోజు పరమానందయ్యగారు భార్యతో కలిసి గుడికి వెళ్ళారు. అదే సమయంలో పొరుగూరి నుండి పేరయ్య అనే పండితుడు వచ్చాడు. వస్తూనే "ఓయ్ పరమానందం! ఒరేయ్ పరమా!" అంటూ కేకలు వేశాడు. ఆ కేకలు విన్న శిష్యులకు విపరీతమైన కోపం వచ్చింది. తమ గురువుగారిని "ఓయ్, ఒరేయ్ అంటాడా!" అనుకున్నారు.

అంతే ఆయన్ని ఇంట్లో స్తంభానికి కట్టేశారు. కొట్టటానికి కర్రల కోసం ఇద్దరు బయటికి వెళ్ళారు.

ఆ పండితుడి అదృష్టం బాగుంది. అదే సమయానికి పరమానందయ్య దంపతులు ఇంటికొచ్చారు. వస్తూనే పరమానందయ్య గారు "అయ్యో... అయ్యో... ఇదేం అఘాయిత్యంరా! ఈయన నా స్నేహితుడు రా!" అంటూ



https://amaravathiteacher.com

పేరయ్య కట్లు విప్పాడు. "సమయానికి నువ్వు రాకపోతే చంపేసేవారురా, పరమా!" అంటూ పేరయ్య బావురుమన్నాడు. శిష్యులు బిక్కమొహం వేశారు. పరమానందయ్య గారు "పాపం వీళ్ళకేమీ తెలియదు. ఒట్టి అమాయకులు. వారిని క్షమించు" అన్నాడు.

పేరయ్య పరమానందయ్య దంపతులను పెళ్లికి పిలిచి వెళ్ళిపోయాడు. అపుడు పరమానందయ్య శిష్యులను పిలిచి కోప్పడి, "ఒరేయ్ మన ఇంటికి వచ్చే అతిథుల్ని గౌరవించి మర్యాదలు చేయాలి" అని చెప్పాడు. శిష్యులు సరేనని తలలూపారు.

పరమానందయ్యగారు భార్యతో కలసి పేరయ్య కూతురి పెళ్ళికి పొరుగూరు వెళ్ళారు. అదే అదనుగా ముగ్గురు దొంగలు ఆ రాత్రి పరమానందయ్య గారి ఇంటికి దొంగతనానికి వచ్చారు. ఇంటికి కన్నం వేయటం మొదలుపెట్టారు. ఆ అలికిడికి శిష్యులకు మెలకువ వచ్చింది. శిష్యుల్లో ఒకడు, "ఒరేయ్! పెద్ద మనుషులురా! అతిథిదేవుళ్ళు! ఇంట్లోకి దూరి వస్తున్నారు. బాగా మర్యాద చేద్దాం" అన్నాడు. వాళ్ల లోపలికి దూరివస్తున్న ఒక్కొక్కరినీ లోపలకి లాగారు. ఎవరూ లేరని ఇంట్లో చొరబడిన దొంగలు ఆ పన్నెండుమంది శిష్యులను చూసి మొదట భయపడ్డారు. తరువాత వారి అమాయకత్వాన్ని గ్రహించారు. చప్పుడైతే ఊరి జనులు నిద్ర లేస్తారని, మౌనంగా ఉన్నారు.

శిష్యులు గురువుగారి మాటలు గుర్తుంచుకున్నారు. అతిథుల పూజ మొదలుపెట్టారు. ఇద్దరు పోయి బిందెలతో నీళ్ళు తెచ్చి, వాళ్ళ నెత్తిన కుమ్మరించారు. ఆ చలి కాలపు చన్నీళ్ళకి దొంగలు గజగజ వణికారు! మరో ఇద్దరు



AP SCERT



https://amaravathiteacher.com

అలంకరించటానికి పసుపు, కుంకుమ, గంధం తెచ్చి పూశారు. కళ్ళ నిండా పసుపు, కుంకుమ పడి మండటంతో, దొంగలు మూలగటం మొదలుపెట్టారు. శిష్యులు సాంబ్రాణి తెచ్చి ధూపం వేయసాగారు. ఇల్లంతా పొగలు కమ్మి, కిటికీల్లోనించి పొగ బయటకు రావటం మొదలైంది.

ఆ దారిన పోతున్న రాజ భటులు “గురువుగారిల్లు కాలిపోతున్నదిరా” అనుకొని గబగబా తలుపులు తోసుకుని లోపలికి వచ్చారు. శిష్యుల చేతిలో చిత్రహింసలు పడుతున్న వారిని దొంగలుగా గుర్తించారు. వెంటనే వారిని బంధించి రాజుగారి దగ్గరికి తీసుకొని వెళ్ళారు. మరుసటి రోజు వచ్చిన గురువుగారు శిష్యుల అమాయకత్వానికి నవ్వుకొన్నారు. ఇంటిని దొంగలు దోచుకోకుండా కాపాడినందుకు సంతోషించారు. దొంగలను పట్టించిన పరమానందయ్యగారి శిష్యులను రాజుగారు పిలిపించి ఘనంగా సన్మానించారు.

– పరమానందయ్యగారి శిష్యుల కథ

## పదాలు - అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పండితుడు | = | బాగా చదువుకున్నవాడు అన్నీ తెలిసినవాడు | అతిథులు | = | అనుకోకుండా ఇంటికి వచ్చేవారు |
| జనులు | = | ప్రజలు | మర్యాద | = | గౌరవం |
| అమాయకత్వం | = | తెలియనితనం | అలికిడి | = | శబ్దం |
| పొరుగూరు | = | పక్కఊరు | కుమ్మరించటం | = | ఒక్కసారిగా పొయ్యటం |
| దంపతులు | = | భార్యాభర్తలు | చిత్రహింసలు | = | నానాబాధలు |
| అఘాయిత్యం | = | చేయకూడని పని | బంధించి | = | కట్టివేసి |
| బావురుమను | = | బోరున ఏడవడం | సన్మానించటం | = | గౌరవించడం |
| బిక్కమొహం | = | ఏడుపు మొహం | ఘనంగా | = | గొప్పగా |

AP SCERT

### ఇవి చేయండి



## వినడం - ఆలోచించి మాట్లాడటం



1. పాఠంలోని చిత్రాల గురించి మాట్లాడండి.
2. పాఠంలో మీకు బాగా నచ్చిన సన్నివేశం గురించి మాట్లాడండి.
3. పరమానందయ్య శిష్యులు ఎలాంటివారో చెప్పండి.
4. మీకు తెలిసిన ఏదైనా హాస్యకథను చెప్పండి.



https://amaravathiteacher.com

## చదవడం - వ్యక్తపరచడం

**అ) పాఠం ఆధారంగా ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారో రాయండి.**

1. "సమయానికి నువ్వు రాకపోతే చంపేసేవారురా పరమా!" ________________
2. "పాపం వీళ్ళకేమి తెలియదు. ఒట్టి అమాయకులు, వారిని క్షమించు." ________________

**ఆ) పాఠం చదివి ఈ క్రింది మాటలు ఎవరు అన్నారో గుర్తించండి.**

"ఒరేయ్! మన ఇంటికి వచ్చే అతిథుల్ని గౌరవించి మర్యాదలు చేయాలి" (     )

అ) పేరయ్య ఆ) శిష్యులు ఇ) పరమానందయ్య ఈ) పేరయ్య భార్య

## పదజాలం

**అ) పాఠంలో గబగబ, గజగజ పదాలు ఉన్నాయి కదా! వీటిని అనుకరణ పదాలు అంటారు. మీరు అలాంటి మరికొన్ని పదాలను రాయండి.**

ఉదా : కరకర ____________ ____________ ____________

గలగల ____________ ____________ ____________

**ఆ) కింది ప్రశ్నలకు సరైన జవాబును గుర్తించండి.**

1. దొంగలు చేసిన ________ కి శిష్యులకు మెలకువ వచ్చింది. (     )

   అ) గోల ఆ) అలికిడి ఇ) పని ఈ) తప్పు

2. అనుకోకుండా ఇంటికి వచ్చే వారిని ఏమంటారు?________ (     )

   అ) ఆహుతులు ఆ) ఆహ్వానితులు ఇ) అతిథులు ఈ) ఆప్తులు

## స్వీయరచన

1. పరమానందయ్య గారి శిష్యులు ఎలాంటి వారు?
2. పరమానందయ్య గారు భార్యతో కలసి ఎక్కడికి వెళ్లారు?
3. పరమానందయ్య శిష్యులకు ఎందుకు కోపం వచ్చింది?
4. పేరయ్య పరమానందయ్య గారి ఇంటికి ఎందుకు వచ్చాడు?
5. శిష్యులు దొంగలకు అతిథి పూజ ఎలా చేశారు?
6. రాజుగారు శిష్యులను ఎందుకు సన్మానించారు?

AP SCERT



https://amaravathiteacher.com

## సృజనాత్మకత

కింది గేయాన్ని పొడిగించండి.

పండు పండు ఏమి పండు?
పండు పండు జామ పండు.
పండు పండు ఏమి పండు?



________________________________
________________________________
________________________________
________________________________ ________________________________
________________________________ ________________________________

## ప్రశంస

మీ ఇంటికి వచ్చిన అతిథులను ఎలా గౌరవిస్తారో చెప్పండి.

## భాషాంశాలు

అ) కింది వాక్యాలను చదవండి. వాక్యం చివర ఉన్న ' ? ' గుర్తును గమనించండి.



1. బాబూ! నీ పేరేమిటి?
2. గీతా! మీ ఊరు ఏది?
3. నీవు ఏ తరగతి చదువుతున్నావు?

పై వాక్యాల చివర '?' గుర్తు ఉందికదా! దీనిని 'ప్రశ్నార్థకం' అంటారు. ఈ '?' గుర్తు ఉన్న వాక్యాలను 'ప్రశ్నార్థక వాక్యాలు' అంటారు.

"ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు, ఏమిటి, ఎలా, ఎవరు" ఇలాంటి పదాలను 'ప్రశ్నార్థక పదాలు' అంటారు. ఈ పదాలు వాక్యాలలో వచ్చినపుడు వాక్యానికి ప్రశ్నార్థకం (?) గుర్తు వస్తుంది.

AP SCERT



https://amaravathiteacher.com

**ఆ) కింది పేరాను చదవండి. పేరాలో ఈ ' ! ' గుర్తును గమనించండి.**

అబ్బో! జూ ఎంత అందంగా ఉందో! అందులో జిరాఫీ ఎంత ఎత్తుగా ఉందో! అమ్మో! సింహాన్ని చూడగానే ఎంత భయమేసిందో! అలాగే పక్షులను చూడగానే ఎంత ముచ్చట వేసిందో! అని 'జూ' లో చూసిన విశేషాలను కమల వనజతో చెప్పింది.

పై పేరాలో ' ! ' గుర్తును గమనించారు కదూ! ఇది ఆశ్చర్యాన్ని తెలిపేది. ఈ గుర్తునే 'ఆశ్చర్యార్థకం' అంటారు.

**ఇ) పై పేరాలో ఆశ్చర్యార్థకం ' ! ' గుర్తు ఉన్న పదాలను గుర్తించి రాయండి.**

______________________________________________

**ఈ) కింది వాక్యం చదివి, వాక్యం చివర సరైన గుర్తు ఉంచండి.**

బాబూ! నీ పేరేమిటి ( )

అ) . ఆ) ? ఇ) , ఈ) !

**ఉ) కింది పదాలలో ఆశ్చర్యార్థకం ఉపయోగించవలసిన పదాన్ని గుర్తించండి.** ( )

అ) ఎప్పుడు ఆ) ఎక్కడ ఇ) ఎందుకు ఈ) అబ్బో



## ప్రాజెక్టు పని

**కథల పుస్తకాల ఆధారంగా ి, ీ, ు, ూ లతో మొదలయ్యే పదాల పట్టికలను తయారు చేయండి. ప్రదర్శించండి.**



## దీనిని కూడా తెలుసుకోండి

### గురుకులాలు

పిల్లలూ!.. ఒకప్పుడు మనదేశంలో విద్యార్థులు గురుకులాల్లో చదువుకొనేవారు. గురుకులం అంటే పిల్లలు,ఉపాధ్యాయులు కలిసి నివసించే ఒక ప్రత్యేక విద్యాకేంద్రం. విద్యార్థులు కొన్ని సంవత్సరాల పాటు అక్కడే ఉంటూ గురువు గారికి సేవ చేస్తూ, అన్ని పనులు స్వయంగా చేసుకుంటూ రకరకాల యుద్ధవిద్యలు, శాస్త్రాలు నేర్చుకొనేవారు. ప్రస్తుతం అవి గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలుగా మార్పుచెందాయి.




AP SCERT



https://amaravathiteacher.com

# రేలా... రేలా...

- జానపద గేయం



పll రేలా రేలా రేలా రేలా రేలారె
రేలా రేలా రేలా రేలా రేలారె
అడవి తల్లికి దండాలో – మా తల్లి అడవికి దండాలో...
అడవి చల్లంగుంటె – అన్నానికి కొదవే లేదు.
పంట ఇంటికొస్తే పండుగ చేద్దాము.

చరణంll కొండలనుండి కోనలనుండి
గోదారమ్మ పరుగులు చూడు
గోదారమ్మ పరుగులు చూడు

ఒంపులు తిరుగుతు ఒయ్యారంగా
పెనుగంగమ్మ ఉరకలు చూడు
పెనుగంగమ్మ ఉరకలు చూడు

ఏటిలోన ఊట చూడు
నీటిలోన సుడులు చూడు
అందరికీ అందగనిలిచె
అడవితల్లి అందం చూడు ll రేలా ll

చరణంll కిల కిల కిలకిల కిలకిల
రామచిలుకల పలుకులు చూడు
రామచిలుకల పలుకులు చూడు
కుహూ కుహూ కుహూ కుహూ
కోయిలమ్మల పాటలు చూడు
కోయిలమ్మల పాటలు చూడు
పావురాల జంట చూడు
పాలపిట్ట పాట చూడు
అందరికీ అందగ నిలిచె
అడవితల్లి అందం చూడు ll రేలా ll

AP SCERT


https://amaravathiteacher.com

## చదువుదాం

# వికటకవి

పూర్వం గార్లపాడు అనే గ్రామంలో రామకృష్ణుడు అనే ఒక అల్లరి బాలుడు ఉండేవాడు. అతను చదువుకోకుండా ఊరంతా తిరుగుతూ ఉండేవాడు. ఒకరోజు అతనికి ఒక సాధువు కనిపించి, ఒక మంత్రాన్ని నేర్పించి కాళికాదేవిని పూజించమని చెప్పాడు.



AP SCERT

రామకృష్ణుడు భక్తితో కాళికాదేవిని ప్రార్థించాడు. అతని భక్తికి మెచ్చి కాళికాదేవి ప్రత్యక్షమైంది. ఆమె రెండు చేతుల్లో రెండు కుండలు ఉన్నాయి.

ఒక కుండలో పాలు, ఇవి తాగితే గొప్ప పండితుడవు (జ్ఞానివి) అవుతావు. మరో కుండలో పెరుగు, ఇది తాగితే గొప్ప ఐశ్వర్యవంతుడవు (ధనవంతుడు) అవుతావు.



https://amaravathiteacher.com

“నీకు ఏది కావాలో కోరుకో” అని దేవి చెప్పింది. రామకృష్ణుడు తెలివిగా.. “అమ్మా! అవి ఎలా ఉంటాయో ఒకసారి చూసి చెప్తాను, రెండూ నా చేతికి ఇవ్వండి” అన్నాడు. దేవి కుండలు ఇవ్వగానే, రామకృష్ణుడు చటుక్కున రెండు కుండల్లోని పాలను, పెరుగును కలిపి తాగేశాడు.



అది చూసి కాళికాదేవికి కోపం వచ్చి, “ఎందుకు ఇలా చేశావు? నువ్వు వికటకవి అవుతావు” అని అన్నది. అప్పుడు రామకృష్ణుడు నవ్వుతూ.. “ధనం లేని తెలివితేటలు, తెలివితేటలు లేని ధనం రెండూ వ్యర్థమే కదా తల్లీ! అందుకే రెండూ కలిపి తీసుకున్నాను” అని వినయంగా చెప్పాడు. అతని సమయస్ఫూర్తికి మెచ్చిన దేవి, అతన్ని ఆశీర్వదించింది. ఆ తర్వాతే అతను తెనాలి రామకృష్ణుడుగా, శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజాలలో గొప్ప కవిగా పేరు పొందాడు.

పిల్లలూ!ఈ కథ ద్వారా బతకడానికి తెలివితేటలు, డబ్బు రెండు అవసరమని తెలుసుకోండి.

AP SCERT


https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

1. కళింగ రాజ్యం లోని పండితుని పేరు ( )

అ) పరమానందయ్య ఆ) రామలింగడు ఇ) చారు దత్తుడు ఈ) పరమేశ్వర శాస్త్రి

2. పరమానందయ్య శిష్యులు ఎంతమంది? ( )

అ) 9 ఆ) 12 ఇ) 8 ఈ) 10

3. కింది పేరాను చదివి, ప్రశ్నలకు జవాబులు గుర్తించండి. రాయండి.

మా బడిలో ఒక చిన్న తోట ఉంది. అందులో ఎర్రని గులాబీలు, తెల్లని మల్లెపూలు ఉన్నాయి. సీతాకోకచిలుకలు పూల మీద వాలుతుంటాయి. మేము రోజూ సాయంత్రం మొక్కలకు నీళ్లు పోస్తాము. తోట అంతా పచ్చగా, అందంగా ఉంటుంది.

i. పూలమీద వాలేవి ఏవి? ( )

అ) రామచిలుకలు ఆ) సీతాకోకచిలుకలు ఇ) గోరువంకలు ఈ) తూనీగలు

ii. మొక్కలకు నీళ్లు ఎందుకు పోయాలి? పోయకపోతే ఏమవుతుంది?

________________________________________

________________________________________

4. "సమయానికి నీవు రాకపోతే చంపేసేవారురా పరమా !" ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారు?

________________________________________

5. మీకు తెలిసిన మహాప్రాణాక్షర పదాలను నాలుగింటిని రాయండి.

________________ ________________

________________ ________________

6. దొంగలు **మూలగడం** మొదలుపెట్టారు. గీత గీసిన పదానికి సొంతవాక్యం రాయండి.

________________________________________

7. పరమానందయ్య శిష్యులు గురించి మీరేమి తెలుసుకున్నారో సొంతమాటల్లో రాయండి.

________________________________________

________________________________________

8. మీ గురువు నుండి నీవు ప్రశంసలు పొందుతున్నపుడు మీకెలా అనిపిస్తుందో మీ అనుభవం రాయండి.

________________________________________

AP SCERT



https://amaravathiteacher.com

# 3 మంచి బాలుడు

H9A8T3

**అభ్యసన ఫలితాలు :**

- గేయ కథను లయబద్ధంగా, అభినయంతో చదవగలరు. (CG1)
- ఏకవచనం, బహువచనం పదాలు రాస్తారు. (CG3)
- పాఠం, పాఠ్యేతర అంశాలు చదివి అడిగిన విధంగా ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలరు. (CG2)
- గేయ సారాంశాన్ని చదివి సొంతమాటల్లో చెప్పగలరు. (CG1)
- భాషా భాగాల్లో నామవాచకం గుర్తించి రాయగలరు. (CG3)
- చిన్న చిన్న గేయాలను తప్పులు లేకుండా చదవగలరు. (CG2)
- కథలను ఆసక్తితో చదవగలరు. గ్రంథాలయంలోని కథల పుస్తకాలను చదవగలరు. (CG5)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి




APSCERT

1. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
2. చిత్రంలో ఏయే జంతువులు ఉన్నాయి? ఏమి చేస్తున్నాయి?
3. మీరు ఎవరెవరికి ఏవిధంగా సహాయం చేస్తారో చెప్పండి.

**కవి పరిచయం**

**ఆలూరి బైరాగి** (5.11.1925 – 9.9.1978)



20వ శతాబ్దపు అగ్రశ్రేణి తెలుగు కవుల్లో ఒకరు. మానవుడి అస్తిత్వ వేదనని కవిత్వంగా వెలువరించారు. 'చీకటిమేడలు', 'నూతిలో గొంతుకలు', 'ఆగమగీతి', 'దివ్యభవనం' ఆయన ప్రసిద్ధ రచనలు. బాలల కోసం చక్కటి గేయ కథలు రచించారు. కేంద్రసాహిత్య అకాడమి పురస్కారం పొందారు.



https://amaravathiteacher.com

# మంచి బాలుడు



తళతళ మిల మిల మెరుపులు మెరసి
హోరున, జోరున వర్షం కురిసి
వీధుల్లో కాల్వలు కట్టాయి
కాల్వల నిండా నీళ్లొచ్చాయి

చెప్పులు తడిసీ బట్టలు తడిసీ
చిందే నీళ్ళకు, బురదకు జడిసీ
జనులు మెల్లగా పోతున్నారు
లేకుంటే జారే పడతారు

ఆ త్రోవను పాపం ఒక ముసలమ్మ
కాటికి కాళ్ళు చాచినట్లున్నది
గడగడ వణికీ, తడ బడి తొణికీ
అడుగులు లెక్కిడుతూ పోతున్నది

మెదలక ఎవరి త్రోవనే వారు
పిన్నలు పెద్దలు పోతున్నారు
వణికే తొణికే ఆ ముసలమ్మకు
ఎవ్వరు సాయం చేసేవారు?

ఇంతలోన దగ్గరలో ఒక బడి
వదలి పెట్టగా పిల్లలు వడి వడి
కేకలు వేస్తూ పరుగులు తీస్తూ
వచ్చారెంతో సందడి చేస్తూ

AP SCERT



https://amaravathiteacher.com



కిలకిలలాడే, ఆడే, పాడే
బాలుర అడుగులు ఆనవు భూమిని
వారు అసలు చూచారో, లేదో
గడగడ వణికే ముదుసలి ఆమెను

కానీ వారిలో ఒక్క బాలుడా
ముదుసలి అవ్వను చూచి, జాలిగొని
చేయి బట్టి కొనిపోయాడామెను
విడిచి వచ్చినాడామె భవనమున

తిరిగి వచ్చి తన తోటి వారితో
అన్నాడాతడు – "స్నేహితులారా!
ఆ ముసలమ్మ కూడ మరి యొకరికి
అమ్మే అని ఆలోచించారా?

మరి మాయమ్మ కూడ ముదుసలియై
నే దూరానెచటో ఉన్నప్పుడు,
అవసర మందు ఆదుకొని దయతో
సాయం చేయొద్దా మరి ఒక్కడు?"

ఇది విని ప్రతి బాలుడు తన మనమున
సిగ్గు జెంది అనుకొన్నాడిట్లని
"దుర్బలులకు సాయం చేయని యెడ
కొరగా దెందుకు మనుజుని మనుగడ"

AP SCERT


https://amaravathiteacher.com



## సారాంశం

ఒకరోజు జోరున వాన కురుస్తున్నది. నేలంతా బురదగా మారింది. ఆ జోరు వానలో ఒక ముసలమ్మ గడగడ వణుకుతూ నడుస్తున్నది. ఆమె అడుగులు తడబడుతున్నాయి. ఆమెను ఎవరూ పట్టించుకోవటం లేదు. ఆ సమయంలో బడి వదిలారు. పిల్లలు సందడి చేస్తూ బయటికి వచ్చారు. ఆనందంగా గెంతులు వేస్తూ వెళ్తున్నారు. ముసలమ్మను చూసిన ఒక పిల్లవాడు నేరుగా ఆమె వద్దకు వెళ్ళాడు. చేయి పట్టుకొని రోడ్డు దాటించాడు. ఆమెను వాళ్ళ ఇంటిదగ్గర దిగబెట్టి వచ్చాడు. అప్పుడు అవ్వ ఆ అబ్బాయిని దీవించింది. ఆ అబ్బాయి స్నేహితుల దగ్గరకు తిరిగి వచ్చాడు. "అమ్మ ఎవరికైనా అమ్మే" అన్నాడు. ఏదో ఒకరోజు మా అమ్మకు కూడా ఎవరో ఒకరు సాయం చెయ్యాలి గదా! అన్నాడు. పిల్లలందరికి అతని మాటలు నచ్చాయి. ముసలమ్మకు సాయం చేయనందుకు వారంతా సిగ్గుపడ్డారు. కష్టాలలో ఉన్నవారికి సాయం చెయ్యని మనిషి జీవితం వ్యర్థం అని వారు తెలుసుకున్నారు.

### పదాలు - అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| వీధులు | = | బజారులు | జాలి | = | దయ |
| జడిసి | = | భయపడి | కొనిపోవు | = | తీసుకుపోవు |
| జనులు | = | ప్రజలు, జనం | మనము | = | మనస్సు |
| త్రోవ | = | దారి | దుర్బలులు | = | బలం లేనివారు |
| వడి | = | వేగం | మనుజుడు | = | మనిషి |
| సాయం | = | సహాయం | మనుగడ | = | జీవనం, జీవితం |
| ముదుసలి | = | ముసలి | | | |

AP SCERT

### ఇవి చేయండి



## వినడం - ఆలోచించి మాట్లాడటం





1. గేయాన్ని అభినయం చేస్తూ పాడండి.
2. గేయ కథలో బాలుడు ముసలమ్మకు సహాయం చేశాడు గదా! మీరెప్పుడైనా ఎవరికైనా అటువంటి సహాయం చేశారా? చెప్పండి.
3. గేయ కథను మీ సొంత మాటల్లో చెప్పండి?
4. పాఠశాలకు వెళ్ళే సమయంలో వర్షం కురిస్తే మీరేమి చేస్తారు?



https://amaravathiteacher.com

## చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది పేరాను చదవండి. పేరా ఆధారంగా జతపరచి రాయండి.**

జోరున వాన కురిసింది. నేలంతా బురదగా వుంది. ముసలమ్మ వణుకుతూ నడుస్తున్నది. ఒక పిల్లవాడు ఆమెను చేయి పట్టుకొని రోడ్డు దాటించాడు. అందరూ అతడిని అభినందించారు.

| | | |
|---|---|---|
| 1. | జోరున | గడగడ వణికింది. |
| 2. | నేలంతా | వాన కురిసింది. |
| 3. | ముసలమ్మ | బురదగా మారింది. |
| 4. | పిల్లవాడు | అభినందించారు. |
| 5. | అందరూ | చేయిపట్టుకొని నడిపించాడు. |



**ఉదా॥** 1. జోరున వాన కురిసింది.

2. ______________________

3. ______________________

4. ______________________

5. ______________________

**ఆ) కింది ప్రశ్నకు సరైన జవాబును గుర్తించండి.**

1. "అమ్మ ఎవరికైనా అమ్మే" అని కింది వానిలో ఎవరన్నారు? ( )

అ) ముసలమ్మ ఆ) బాలుడు ఇ) పిల్లలు ఈ) బాలుని తల్లి

## పదజాలం

**అ) కింది పదాలు గమనించండి.**

**కుర్చీ - కుర్చీలు**

పై పదాలలో మొదటిది ఒకటే కుర్చీ (ఏకవచనం). అంటే ఒక కుర్చీ. రెండో పదం మొదటి దానికి 'లు' చేర్చబడినది. అంటే ఒకటికంటే ఎక్కువ ఉన్నాయని అర్థం (బహువచనం). కింది పదాలకు బహువచనాలు రాయండి.

| ఏకవచనం | - | బహువచనం | ఏకవచనం | - | బహువచనం |
|---|---|---|---|---|---|
| పలక | - | ........................ | కడవ | - | .................... |
| తలుపు | - | ........................ | చెట్టు | - | .................... |

AP SCERT



https://amaravathiteacher.com

**1. కింది వాక్యంలో గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.**

మెదలక ఎవరి త్రోవనే వారు పిన్నలు పెద్దలు పోతున్నారు. ( )

అ) వేగం ఆ) దారి ఇ) మనిషి ఈ) నెమ్మది

**2. కింది వాక్యంలో గీత గీసిన పదానికి వ్యతిరేక పదాన్ని గుర్తించండి.** ( )

మనుషులు నెమ్మదిగా నడుచుకుంటూ వెళుతున్నారు.

అ) మంచిగా ఆ) ఆనందంగా ఇ) వేగంగా ఈ) బలంగా

## స్వీయరచన

1. నేలంతా బురదగా ఎందుకు మారింది?
2. గేయ కథలో అబ్బాయి స్నేహితులకు అమ్మ గురించి ఏమని చెప్పాడు?
3. మంచి బాలుడు కథలోని నీతిని రెండు వాక్యాలలో రాయండి.
4. వర్షం వచ్చినప్పుడు మీరు ఏ ఏ పనులు చేస్తారు?
5. బాలుడు ముసలమ్మకు ఎలా సహాయం చేశాడో రాయండి.
6. మంచి బాలుడు గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

## సృజనాత్మకత

**సాయం చేసిన పిల్లవాడికి అవ్వ మూడు బహుమతులు ఇచ్చింది అనుకోండి. ఆ తరువాత ఏం జరిగి ఉంటుందో ఈ కింది చిత్రాలు చూసి కథ చెప్పండి. సొంత మాటల్లో రాయండి.**

AP SCERT

1.



అవ్వ బాలుడికి లడ్డూ, పూలమొక్క విసనకర్ర ఇచ్చింది.



https://amaravathiteacher.com

2.



3.



4.





## ప్రశంస

గేయంలో బాలుడు ముసలమ్మకు సహాయం చేసి మంచి పని చేశాడు కదా! మీరు ఏఏ మంచి పనులు చేస్తారో చెప్పండి.

AP SCERT



https://amaravathiteacher.com



## భాషాంశాలు



**అ) కింది వాక్యాలు చదవండి. గీతగీసిన పదాలు గమనించండి.**

1. ఆనంద్, మాధవి, స్మిత బజారుకు వెళ్ళారు.
2. జింక, ఎలుక, కుందేలు మంచి స్నేహితులు.
3. జామ చెట్టుపై రామచిలుక, పావురం వాలాయి.

పై వాక్యాలలో గీతగీసిన పదాలు మనుషుల పేర్లు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లను తెలియజేస్తున్నాయి కదూ! ఇలా పేర్లను తెలిపే పదాలను "నామవాచకాలు" అంటారు.

**ఆ) కింది పట్టికలో మీకు తెలిసిన మనుషుల పేర్లు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లు రాయండి.**

| మనుషుల పేర్లు | జంతువుల పేర్లు | పక్షుల పేర్లు |
|---|---|---|
| ఉదా॥ ఆనంద్ | ఉదా॥ జింక | ఉదా॥ పావురం |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |

AP SCERT

**1) కింది ఇవ్వబడిన వాక్యం ఎలాంటి వాక్యమో గుర్తించండి.**

నీవు ఏ ఊరు వెళ్తున్నావు? ( )

అ) ఆశ్చర్యార్థకం ఆ) ప్రశ్నార్థకం ఇ) సమానార్థకం ఈ) నిషేధార్థకం

**2) కింది పదాలలో నామవాచకాన్ని గుర్తించండి.** ( )

అ) ఆమె ఆ) విశాఖపట్నం ఇ) అందమైన ఈ) వెళ్ళింది.



https://amaravathiteacher.com

## ప్రాజెక్టు పని

**మీ గ్రామంలో ఉండే పెంపుడు జంతువుల, పక్షుల ఆహారపు అలవాట్ల వివరాలు సేకరించి ప్రాజెక్టు తయారు చేయండి. ప్రదర్శించండి.**

## దీనిని కూడా తెలుసుకోండి

### సహానుభూతి...... విలువలు

పిల్లలూ... ఎదుటివారి బాధను, సంతోషాన్ని, దు:ఖాన్ని మనదిగా భావించి స్పందించడమే సహానుభూతి. సహానుభూతి అనేది ముఖ్యమైన మానవతా విలువలలో ఒకటి. ఇది ఇతరుల కష్టాలు, బాధలు అర్థం చేసుకొని వారికి సహాయం చేయాలనే భావనను కలిగిస్తుంది. సహానుభూతికి సంబంధించిన విలువలు మానవత, సమానత్వం, న్యాయం, సోదర భావం వంటి ప్రాథమిక సూత్రాలతో అనుసంధానమై ఉన్నాయి. ఇంకా వీటికి సంబంధించిన సమాచారాన్ని గ్రంథాలయ పుస్తకాల ఆధారంగా లేదా ఉపాధ్యాయుల నుండి తెలుసుకోండి.

AP SCERT



పాడుదాం..

# కలపండి చేయి చేయి



ప॥ కలపండి చేయి చేయి కలపండి
పదిమంది భుజం భుజం కలపండి
చేయి చేయి కలపండి.

చ॥ కొండరాళ్ళు పగులగొట్టి కోన చదును చేద్దాం
కోన వెంట దారితీసి రాదారులు వేద్దాం
కొండరాళ్ళు పగులగొట్టి కోన చదును చేద్దాం
కోన వెంట దారితీసి గోదారులు వేద్దాం
కొండ కోన లొంగ దీసి కొల్లలు పండిద్దాం

॥ కలపండి ॥

చ॥ పాడుకుంటు పనిచేస్తే పదిమందికి లాహిరి
ఆడుకుంటు పనిచేస్తే అనిపించదు చాకిరి
పాడుకుంటు పనిచేస్తే పదిమందికి లాహిరి
ఆడుకుంటు పనిచేస్తే అనిపించదు చాకిరి
కలకత్తా కాశ్మీరం కాశీ కన్యాకుమారి
కలిపేస్తాం రైలుదారి కానకోన రహదారి

॥ కలపండి ॥

AP SCERT

## కవి పరిచయం



**దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి** (1.11.1897 – 24.2.1980)

ఆధునిక తెలుగు కవిత్వంలో భావకవిత్వ యుగానికి తలుపులు తెరిచారు. అచ్చమైన తెలుగు కవి. అక్షర రమ్యత, భావనా సౌకుమార్యం, శబ్ద సంస్కారం కృష్ణశాస్త్రి కవిత్వ లక్షణాలు. అందుకనే వారి కవిత్వాన్ని శ్రీశ్రీ ఇక్షు సముద్రంతో పోల్చారు. 'కృష్ణపక్షం', 'ఊర్వశి', 'ప్రవాసము' వీరి ప్రసిద్ధ రచనలు. పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు.


https://amaravathiteacher.com

చదువుదాం

# దయ



పూర్వం కపిలవస్తు నగరాన్ని శుద్ధోధనుడు అనే రాజు పాలించేవాడు. అతని కుమారుడు గౌతముడు. అతనికి సిద్ధార్థుడు అనే పేరు కూడా ఉంది. గౌతముడు బాల్యం నుంచి పెద్దల మీద గౌరవం, భూతదయ వంటి సుగుణాలతో పెరిగాడు.

దేవదత్తుడు గౌతముని బాల్య మిత్రుడు. ఒకనాడు వాళ్ళిద్దరూ నదీ తీరానికి వెళ్ళారు. అక్కడ ఆకాశంలో హాయిగా ఎగిరే హంసలను దేవదత్తుడు చూశాడు. వాటిని వేటాడాలని బాణంతో కొట్టాడు. ఆ బాణం ఒక హంసకు తగిలి గిలగిలా కొట్టుకుంటూ గౌతముని ముందు పడింది. గౌతముడు జాలితో, కింద పడిన హంసను ఒడిలోకి తీసుకుని నెమ్మదిగా బాణం తీసేశాడు. దాని శరీరాన్ని నిమురుతూ దానికి ఊరట కలిగించాడు.



అప్పుడు దేవదత్తుడు అక్కడకు వచ్చి, తాను హంసను కొట్టాను కాబట్టి అది తనదే అన్నాడు. మిత్రమా! ఆకాశంలో హాయిగా ఎగిరే హంసను ఎందుకు హింసించావు? జీవహింస పాపం కదా! అంటూ హంసను ఇవ్వడానికి గౌతముడు ఇష్టపడలేదు. దానితో వాళ్ళ తగువు రాజుగారి దగ్గరకు వెళ్ళింది. ఇద్దరూ రాజుగారి ఆస్థానంలో న్యాయాధికారికి విన్నవించారు. భూతదయతో

AP SCERT



https://amaravathiteacher.com



గౌతముడు దాని ప్రాణాన్ని కాపాడినందువల్ల అది గౌతమునికే చెందుతుందని న్యాయాధికారి తీర్పు చెప్పాడు. ఆ తీర్పుతో దేవదత్తుడు సంతృప్తి పడలేదు. న్యాయాధికారి ఆలోచించి, గాయపడిన హంస కోలుకున్న తరువాత తీర్పు చెపుతానన్నాడు. అంతవరకు సిద్ధార్థుడు తన చేతిలో ఉన్న హంస బాగోగులు తాను చూసుకుంటానన్నాడు. న్యాయాధికారి సరేనన్నాడు.

హంస గాయం నయం అయిన తరువాత న్యాయాధికారి ఒక పీట తెప్పించి దానిపై హంసను ఉంచమన్నాడు. గౌతముడిని, దేవదత్తుడిని విడివిడిగా హంసను పిలవమన్నాడు. అది ఎవరి దగ్గరకు వెళ్తే అది వారిదవుతుందన్నాడు. మొదట దేవదత్తుడు హంసను పిలిచాడు. అతని కోపపు చూపులకు, కఠినమైన పిలుపులకు హంస రాలేదు. గౌతముడు ఆప్యాయంగా పిలవగానే ఆ హంస అతని ప్రేమ పూర్వకమైన పలుకులకు ఎగిరి అతని చేతిలో వాలింది.



సిద్ధార్థుని అహింసా పద్ధతికి సభలోని వారందరూ చప్పట్లు కొట్టారు. రాజు, న్యాయాధికారి సంతోషించారు. అందువల్ల కాఠిన్యం కంటే ప్రేమ, దయ ఉన్న వాళ్ళకే అందరి మన్నన లభిస్తుంది అని గ్రహించాలి.

పిల్లలూ..! ఈ కథ చదివిన తరువాత మీకేమనిపిస్తుంది? మనతోపాటు మన చుట్టూ ఉండే జంతువులను, పక్షులను హింసించకూడదు. వాటి పట్ల దయకలిగి ఉండాలి. ఈ భూమి మీద మనతోపాటు అవి కూడా బ్రతకాలి కదా!

AP SCERT



https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1.  చిత్రాన్ని చూసి పదాన్ని గుర్తించండి. (    )

అ) ఛత్రం ఆ) గాలిపటం ఇ) బొంగరం ఈ) పారాచూట్

2. కింద గీత గీసిన పదానికి అర్థం రాయండి. (    )

నేను మా అమ్మనాన్నలకు భోజనం తీసుకొని వడివడిగా పొలానికి వెళ్లాను.

అ) ముడి ఆ) వేగం ఇ) ఒడి ఈ) మడి

3. కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి. (రోడ్డు, చలికి, వాన, బురద)

జోరున ________కురిసింది. నేలంతా ________ గా మారింది. ముసలమ్మ ________ వణికింది. పిల్లవాడు చేయిపట్టుకొని ________ దాటించాడు.

4. కింది పేరా చదవండి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

దీపావళి పండగ అంటే పిల్లలకు చాలా ఇష్టం. ఆ రోజు అందరూ కొత్త బట్టలు వేసుకుంటారు. సాయంత్రం దీపాలు వెలిగిస్తారు. లక్ష్మీదేవికి పూజ చేసి, టపాసులు కాలుస్తారు. మిఠాయిలు పంచుకుంటారు.

i. పై పేరా ఆధారంగా పిల్లలకు ఇష్టమైన పండుగ ఏది? (    )

అ) దీపావళి ఆ) సంక్రాంతి ఇ) ఉగాది ఈ) దసరా

ii. దీపావళి పండగను 'దీపాల పండగ' అని ఎందుకు పిలుస్తారు?

________________________________________

5. కింది వాక్యంలో ' ! ' , ' ? ' ఈ గుర్తులు ఎక్కడ పెట్టాలో గుర్తించండి.

బాబూ నీ పేరేమిటి

6. కింది పదాల ఆధారంగా 'సాయం'కు సంబంధించి రెండు వాక్యాలు రాయండి.

అనాధలు, సాయం, దుస్తులు, వృద్ధులు, అంధులు, పేదలు

ఉదా : అనాధలకు సాయం అందించాలి.

________________________________________

7. మీరు చేసిన ఏదైనా మంచి పనిని గురించి మీ సొంత మాటల్లో రాయండి.

________________________________________

________________________________________

8. నీ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థి ఒంటరిగా ఉంటుంటే, నీవు ఎలా స్పందిస్తావు?

________________________________________

AP SCERT



https://amaravathiteacher.com

# 4 నా బాల్యం

G3D2D6

## అభ్యసన ఫలితాలు

- 'నాజర్' బాల్యం గురించి సొంత మాటల్లో వ్యక్తీకరించగలరు. (CG1)
- పాఠం ఆధారంగా ఇచ్చిన అంశాలను చదవగలరు. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాయగలరు. (CG2)
- పదాలకు అర్థాలతోపాటు, వివిధ మాండలికాలు గురించి తెలుసుకొని వాటిని వినియోగించగలరు. (CG4)
- భాషా భాగాలలో నామవాచకం గురించి తెలుసుకుని వాటిని గుర్తించి రాయగలరు. (CG3)
- లలితకళల గురించి తెలుసుకుంటారు. కళల పట్ల అవగాహన కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవగలరు. (CG5)

## చిత్రం చూడండి - ఆలోచించి మాట్లాడండి



AP SCERT

1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏమేం చేస్తున్నారు?
2. చిత్రంలోని సన్నివేశాల గురించి మాట్లాడండి.
3. మీరు ఇలాంటి సన్నివేశాలు ఎప్పుడైనా చూశారా! దాని గురించి మాట్లాడండి.

### కవి పరిచయం

షేక్ నాజర్ తన జీవితకథను తానే చెప్పుకున్నట్లుగా అంగడాల రమణమూర్తి అక్షరీకరించారు. స్వీయచరిత్రయైన ఈ కథకు 'పింజారి' అని పేరు పెట్టారు.



https://amaravathiteacher.com

# నా బాల్యం

పొన్నెకల్లు తూర్పు వీథిలో ముసల్మానుల పందిరిగుంజ కూడా పాట పాడుతుందని పేరు. నేను ఆ పందిరి కింద పుట్టాను. నేను పుట్టగానే "అబ్దుల్ అజీజ్" అని పిలిచారట మా గారపాడు తాత. మా నాన్నకు ఆ పేరు నచ్చలేదు. "నాజర్" అని పిలవాలని ఆయన ఆశ.



మా గారపాడు మామలూ, అత్తలూ నన్ను "అబ్దుల్ అజీజ్" అనీ, పొన్నెకల్లు పెదనాన్నలు, చిన్నాన్నలు, అమ్మలూ, అక్కలూ "నాజరూ" అని పిలుస్తూ వచ్చారు. నేను తప్పటడుగులు వేస్తూనే వచ్చీరాని మాటలతో

"హ... అదిగో లేడీ
పరిగెడుతోంది
లేడి బోయెరా
హ... బాణమేయరా" అని పాడుతూ

ఎగిరి గంతులేసేవాడినట. గేదె, దున్న తోక వెంట్రుకలు పీక్కొచ్చి, గడ్డాలూ, మీసాలు, బొట్లు పెట్టి

"నేనే బ్రహ్మనురా
పామరులారా
ఓ జనులారా
నేనే బ్రహ్మనురా" అని కూనిరాగాలు

తీస్తుండే వాడిని.

అమ్మా నాన్న ఆరుగాలం ఎండనకా, వాననకా, అలుపు సొలుపు లేకుండా కష్టపడేవారు. మా అమ్మ చారెడు గింజలు దంచి, వండి నాకూ మాచెల్లికీ పెట్టడం, మళ్ళీ అంతా పనులకు పోవడం దినచర్యగా జరుగుతుండేది.

నాకు బడిలో చేరే వయసు వచ్చింది. ఎలాగో శ్రమపడి కొత్తలాగూ, కొత్తచొక్కా కుట్టించాడు మా నాన్న. చదువు మూడోనేత్రమనీ కొబ్బరికాయ, ఆకులూ, వక్కలూ పావలా గురుదక్షిణ గురువుగారికిచ్చి నన్ను వీథి బడిలో అప్పగించాడు మా నాన్న.

AP SCERT



https://amaravathiteacher.com

మధ్యాహ్నం బడినుండి ఇంటికి వెళ్ళగానే "గింజలు తీసుకొని యింకా మీ నాన్న యింటికి రాలేదు నాయనా! ఇంకా వండలేదు.సాయంకాలం పంతులు గార్ని అడిగి పెందలకడ రా అయ్యా!" అని అమ్మ పాలో, పెరుగో, చల్లో తాగడానికి ఇచ్చేది.

నేను తాగి మూతి తుడుచుకొని "సజ్జ జొన్నలు లేవు గానీ చల్ల తాగీ చదువుకోరా" అని పాడుకుంటూ పోయేవాణ్ణి.

హార్మోనిస్టు ఖాదర్ ఒకరోజు మా ఇంటికొచ్చి, మస్తాన్ గారూ మన కుర్రోడు మంచి తెలివి కలవాడు. శ్రుతి, లయ, గానం, మంచి కంఠం కలవాడు. నాతో పంపండి. చదువు, సంగీతం నేర్పించి గొప్పవాడిని చేస్తానన్నాడు. మా నాన్న సరేనన్నాడు.



గోగుపుల్ల గొట్టంతో నీళ్ళ చెంబులో వూదిస్తూ, శ్రుతి గుక్క నేర్పించేవాడు. ఏడ్వడం, నవ్వడం, కోపంగా మాట్లాడడం, చూడడం, మూతి ముడవడం, కళ్ళురమడం లాంటివి నేర్పేవాడు. కళ్ళలో కొబ్బరి నూనె వేసి, లైటు వంక చూసి, నీరు కారుతుంటే ఏడుపు డైలాగులు చెప్పించేవాడు.

పాఠశాల వార్షికోత్సవం వచ్చింది. "ద్రోణ విజయం" అనే చిన్న నాటిక ఆడాము. నేను ద్రోణాచార్యులుగా పద్యాలు, పాటలు పాడాను. మా పంతులు గారు నా వీపు తడుతూ బాగా చదువుకోరా మంచి గాయకుడవూ, నటుడవూ అవుతావని ఐదు రూపాయలు, పుస్తకం, పెన్సిలు బహుమతిగా ఇచ్చారు. అలా నా బాల్యం ఆకలితో ఆటలతో పాటలతో గడిచిపోయింది.

AP SCERT



https://amaravathiteacher.com

## నాజర్ జీవిత విశేషాలు



- షేక్ నాజర్ నిరుపేద ముస్లిం కుటుంబంలో గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో 1920 ఫిబ్రవరి 5వ తేదీన జన్మించారు.
- నాజర్ తండ్రి షేక్ మస్తాన్, తల్లి బీనాబీ.
- తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహంతో ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథ ప్రక్రియకు నాజర్ కొత్త మెరుగులు దిద్దారు.
- పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, బెంగాల్ కరువు వంటి ఇతివృత్తాలలో సమకాలీన అంశాలు జతచేసి నాజర్ బుర్రకథలు రూపొందించారు.
- నాజర్ చేసిన కృషిని గుర్తించి భారత ప్రభుత్వం 1986లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.
- నాజర్ 1997 ఫిబ్రవరి 22వ తేదీన మరణించారు.

AP SCERT

## పదాలు - అర్థాలు

ఆశ = కోరిక
ఆరుగాలం = ఏడాది అంతా
దినచర్య = ప్రతిరోజూ చేసే పనులు
గురుదక్షిణ = గురువులకు ఇచ్చే కానుక
వార్షికోత్సవం = సంవత్సరం చివరన జరుపుకునే వేడుక
గుంజ = రాట
పామరులు = చదువుకోనివారు

## ఇవి చేయండి



### వినడం - ఆలోచించి మాట్లాడటం



1. నాజర్ ఏ కళాకారునిగా పేరు పొందాడు?
2. పాఠశాల వార్షికోత్సవంలో మీరు ఏయే ప్రదర్శనలు చేస్తారు?
3. నాజర్ గురించి మీకు తెలిసిన విషయాలు చెప్పండి.


https://amaravathiteacher.com

## చదవడం - వ్యక్తపరచడం

**అ) కింది పట్టిక చదవండి. పాఠం ఆధారంగా నాజర్‌ను ఎవరు ఎలా పిలిచేవారో తెలుపుతూ వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| 1. గారపాడు తాత<br>2. పెదనాన్నలు, చిన్నాన్నలు<br>3. మామలు, అత్తలు<br>4. నాన్నగారు | అబ్దుల్ అజీజ్ అని<br>నాజర్ అనీ | పిలిచేవాడు<br>పిలిచేవారు |

**ఉదా॥** పెదనాన్నలు, చిన్నాన్నలు నాజర్ అని పిలిచేవారు.

______________________________________________

______________________________________________

______________________________________________

**ఆ) పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

హార్మోనిస్టు ఖాదర్ ఒక రోజు మా ఇంటికొచ్చి, మస్తాన్‌గారూ మన కుర్రోడు మంచి తెలివిగలవాడు. శ్రుతి, లయ, గానం, మంచి కంఠం కలవాడు. నాతో పంపండి. చదువు, సంగీతం నేర్పించి గొప్పవాడిని చేస్తాను అన్నాడు.



1. నాజర్ తండ్రిగారి పేరేమిటి?

జ. ______________________________________________

2. పై పేరాలో హార్మోనిస్టు ఎవరు?

జ. ______________________________________________

3. ఖాదర్, నాజర్‌కు ఏం నేర్పించాలనుకున్నాడు?

జ. ______________________________________________

**ఈ) పై పేరా ఆధారంగా కింది వాక్యాలలో తప్పు (×), ఒప్పు (3) లను గుర్తించండి.**

1. అజీజ్, నాజర్‌కు చదువు, సంగీతం నేర్పుతానన్నాడు. (    )
2. మస్తాన్ కుమారుడు నాజర్. (    )
3. ఖాదర్ వయొలిన్ విద్వాంసుడు. (    )
4. నాజర్ మంచి తెలివిగలవాడు. (    )

AP SCERT



https://amaravathiteacher.com

## పదజాలం

**అ) పిల్లలూ! కొండపల్లి బొమ్మను చెక్కతో తయారు చేస్తారు కదా! మరి కింది వస్తువులు వేటితో తయారుచేస్తారో జతపరచండి. వాటిని వాక్యాలుగా రాయండి.**

| | | |
|---|---|---|
| 1. | కుండ | వెదురు |
| 2. | అద్దం | ఇనుము |
| 3. | బుట్ట | మట్టి |
| 4. | కొడవలి | గాజు |



**ఉదా॥** 1. కుండ మట్టితో తయారు చేస్తారు. 2. ______________________

3. ______________________ 4. ______________________

**పిల్లలూ! పాఠంలో ఉన్న కింది పదాలను మన రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇలా కూడా అంటారని తెలుసుకోండి.**

1. గుంజ : రాట, నిట్టాడు, స్తంభం
2. చిన్నాన్న : బాబాయి, పినతండ్రి, చిన్నాయన, చిన్నబ్బ
3. బువ్వ : అన్నం, కూడు, మెతుకులు

**ఉపాధ్యాయులకు సూచన :** ఇలాంటివి మరికొన్ని పదాలను పరిచయం చేయండి.

**1) కింది వాక్యంలో గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి.**

నాకు గారెలు తినాలని <u>ఆశగా</u> ఉంది. ( )

అ) కోరిక ఆ) సంతోషం ఇ) కోపం ఈ) బాధ.

**2) కింది పదాలలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించండి.** ( )

అ) శ్రుతి ఆ) లయ ఇ) గానం ఈ) చిత్రలేఖనం

AP SCERT

## స్వీయరచన

1. నాజర్ ఏ గ్రామంలో జన్మించాడు ?
2. పాఠశాల వార్షికోత్సవంలో నాజర్ వేసిన నాటకం పేరేమిటి?
3. నాజర్ తన అమ్మా, నాన్నల గురించి ఏం చెప్పారో రాయండి.
4. ఖాదర్, నాజర్‌కు సంగీతం ఎలా నేర్పించాడో రాయండి.



https://amaravathiteacher.com

5. నాజర్‌ను పంతులుగారు ఎలా మెచ్చుకున్నారు?

6. 'నాజర్' ను ఎవరెవరు ఎలా పిలుస్తారో తెలుసుకున్నారు గదా! మిమ్మల్ని ఎవరెవరు ఎలా పిలుస్తారో రాయండి.

నా పేరు..................................

నన్ను మా అమ్మ................అని పిలుస్తుంది.

మా నాన్న.....................................................

మా............................................................

## సృజనాత్మకత

**కొబ్బరి చెట్టు ఆత్మకథను పొడిగించండి.**

నా పేరు కొబ్బరి చెట్టు.

నేను చక్కటి కాయలను ఇస్తాను.

-----------------------------------------

-----------------------------------------



## ప్రశంస

**పాఠశాలలో అందమైన చిత్రాలు గీసేవారిని, చక్కగా పాటలు పాడే వారిని, నృత్యం బాగా చేసే వారిని మీరు ఎలా అభినందిస్తారో చెప్పండి.**

## భాషాంశాలు

నా పేరు కైరా. నేను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, బాపట్ల జిల్లా, వేమూరు మండలం, జంపని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మూడవ తరగతి చదువుతున్నాను. మా పాఠశాలలో ఏకరూప దుస్తులు, పుస్తకాలు, పుస్తకాలసంచి, బూట్లు, సాక్సులు, బెల్టు, నిఘంటువు ఇచ్చారు. నేను ప్రతిరోజు వీటిని ఉపయోగిస్తాను.

పై పేరాలో గీత గీసిన పదాలు ప్రాంతాల పేర్లు, వస్తువుల పేర్లను తెలియజేస్తున్నాయి కదా! మనుషుల పేర్లు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లతో పాటుగా ఇలా ప్రాంతాల, వస్తువుల పేర్లను తెలిపే పదాలను **నామవాచకాలు** అంటారు.

AP SCERT



https://amaravathiteacher.com

**పేరాలోని నామవాచకాలను కింది పట్టికలో రాయండి.**

| వస్తువుల పేర్లు | ప్రాంతాల పేర్లు |
|---|---|
| ఉదా : పుస్తకాలు | ఉదా : బాపట్ల |
| | |
| | |
| | |
| | |
| | |

## ప్రాజెక్టు పని

**వివిధ రకాల సంగీత వాయిద్య పరికరాల చిత్రాలను, వాటి పేర్లను సేకరించి ప్రాజెక్టు తయారు చేయండి. ప్రదర్శించండి.**

## దీనిని కూడా తెలుసుకోండి

### లలిత కళలు

మన మనసుకు హాయిని, ఆనందాన్ని ఇచ్చే ఆహ్లాదకరమైన కళలనే లలిత కళలు అంటారు. చిత్రలేఖనం, శిల్పం, సంగీతం, కవిత్వం, నాట్యం మొదలైన వాటిని లలిత కళలు అంటారు. మన పెద్దలు 64 లలితకళలు ఉన్నాయని చెప్పారు. వాటిలో ఇవి కొన్ని. మీరు చదువుతో పాటు మీకు నచ్చే, అందుబాటులో ఉన్న ఏదో ఒక కళను అభ్యసించడానికి ప్రయత్నించండి.

64 లలిత కళల గురించి తెలుసుకోండి.



AP SCERT



https://amaravathiteacher.com

## పాడుదాం..

### బంగారు పాపాయి



ప॥ బంగారు పాపాయి బహుమతులు పొందాలి
పాపాయి చదవాలి మా మంచి చదువు ॥

చ॥ పలుసీమలకు పోయి, తెలివిగల పాపాయి
కళలన్ని చూపించి ఘనకీర్తి పొందాలి
ఘనకీర్తి పొందాలి ఘనకీర్తి తేవాలి

॥బంగారు॥



చ॥ మా పాప పలికితే మధువులే కురియాలి
పాపాయి పాడితే పాములే ఆడాలి
ఏ దేశమేజాతి ఎవరింటిదీ పాప ?
ఎవ్వరీ పాపాయి అని ఎల్లరడగాలి

॥బంగారు॥



చ॥ తెనుగుదేశము నాది, తెనుగుపాపను నేను
అని పాప జగమంతా చాటి వెలిగించాలి
మా నోములపుడు మా బాగా ఫలియించాలి

॥బంగారు॥

AP SCERT



https://amaravathiteacher.com

చదువుదాం

## పట్టుదల




ఒక గ్రామంలో రాహుల్ అనే అబ్బాయి ఉండేవాడు. రాహుల్‌కి పుస్తకాలు చదవడం ఇష్టం. కానీ పెద్ద పెద్ద పదాలు చదవడం అతనికి కష్టంగా అనిపించేది. తరగతిలో చదవమంటే నెమ్మదిగా చదివేవాడు. కొన్ని సార్లు తప్పులు దొర్లేవి. స్నేహితులు వేగంగా చదవడం చూసి రాహుల్ నిరుత్సాహపడ్డాడు. ఒక రోజు గురువుగారు రాహుల్‌ని పిలిచారు. "ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదివితే తప్పక మెరుగవుతావు" అన్నారు.

ఆ మాటలు రాహుల్ మనసులో నాటుకున్నాయి. ఆ రోజు నుంచి రాహుల్ ప్రతి రోజు సాయంత్రం ఒక కథ చదవడం మొదలుపెట్టాడు. అర్థం కాని పదాలను అడిగి తెలుసుకునేవాడు. మొదట నెమ్మదిగా చదివినా నిరుత్సాహ పడలేదు. తప్పులు దొర్లినప్పటికీ పట్టు వదలలేదు. అమ్మ కూడా అతనిని ప్రోత్సహించింది. రోజులు గడిచేకొద్దీ చాలా మెరుగయ్యాడు. తరగతిలో చదవమన్నప్పుడు చాలా ధైర్యంగా చదవడం మొదలుపెట్టాడు. ఒక రోజు పాఠశాలలో పఠన పోటీ ఉంటుందని ప్రకటించారు. ఖచ్చితంగా పోటీలో పాల్గొనాలని అనుకున్నాడు.

పోటీకి ముందు రోజూ సాధన చేశాడు. పోటీ రోజు రానే వచ్చింది. రాహుల్ పేరు పిలిచారు. అతను పుస్తకం చేతితో పట్టుకున్నాడు. అందరూ అతనివైపు చూస్తున్నారు. రాహుల్ ధైర్యంగా చదవడం మొదలుపెట్టాడు. పోటీలో అతనికి మొదటి బహుమతి వచ్చింది. గురువుగారు, తల్లిదండ్రులు రాహుల్‌ని అభినందించారు. రాహుల్ చాలా సంతోషించాడు. చదువులో విజయం పట్టుదలతోనే వస్తుందని తెలుసుకున్నాడు. పిల్లలూ! మీరు కూడా ఇలాగే పట్టుదలతో విజయం సాధించండి.

AP SCERT


https://amaravathiteacher.com

# నేనేమి నేర్చుకున్నాను?

1. బాబాయి, పినతండ్రి, చిన్నబ్బ, చిన్నాయన లాంటి పేర్లతో ఎవరిని పిలుస్తారు?

అ) నాన్నకి నాన్న ఆ) తండ్రికి తమ్ముడు ఇ) అమ్మకి తమ్ముడు ఈ) అమ్మకు నాన్న

2. కింద ఇవ్వబడిన వాక్యం ఎలాంటి వాక్యమో గుర్తించండి. ( )

నీవు ఏ పాఠశాలకు వెళుతున్నావు?

అ) ఆశ్చర్యార్థకం ఆ) ప్రశ్నార్థకం ఇ) సామర్థ్యార్థకం ఈ) నిషేధార్థకం

3. కింది పేరా చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఆవు ఒక సాధు జంతువు. ఇది మనకు పాలు ఇస్తుంది. పాలు తాగడం వల్ల మనకు బలం వస్తుంది. ఆవు పాలనుండి పెరుగు, వెన్న, నెయ్యి తయారు చేస్తారు.

i. పాలు తాగడం పిల్లలకు ఎందుకు ముఖ్యం?

______________________________

ii. మీకు నేతితో తయారుచేసిన ఏయే పదార్థాలు అంటే ఇష్టం?

______________________________

4. కింది వస్తువులను వేటితో తయారుచేస్తారో వాక్యాలుగా రాయండి.

ఉదా : కుండలు మట్టితో చేస్తారు .

1. అద్దం ______________________________

2. బుట్ట ______________________________

3. గునపం ______________________________

5. 'నా బాల్యం' పాఠం లాగా మీకు ఇష్టమైన కళను వివరిస్తూ రెండు వాక్యాలు సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

6. మీ తరగతిలో పాటలు పాడే విద్యార్థిని అభినందిస్తూ నాలుగు వాక్యాలు రాయండి.

______________________________

______________________________

7. మిమ్మల్ని ఆప్యాయతగా అక్కున చేర్చుకున్న వారెవరు? వారి గురించి రెండు వాక్యాలు రాయండి.

______________________________

______________________________

AP SCERT



https://amaravathiteacher.com

# 5 పొడుపు – విడుపు

**అభ్యసన ఫలితాలు :**

- సంభాషణలు చదివి పాత్రలు గురించి మాట్లాడగలరు.(CG1)
- నూతన పదాలను రాయగలరు.(CG4)
- సంభాషణలు చదవగలరు, సొంత మాటల్లో అర్థాన్ని వ్యక్తపరచగలరు.(CG2)
- పొడుపు కథలను రాయగలరు. సర్వనామాలను ఉపయోగించి వాక్యాలను రాయగలరు. (CG3)
- కృత్రిమ మేధస్సు గురించి తెలుసుకుంటారు. మరింత సమాచారం కొరకు గ్రంథాలయ పుస్తకాలను చదవగలరు.(CG5)

## చిత్రం చూడండి – ఆలోచించి మాట్లాడండి




AP SCERT

1. చిత్రంలో ఏయే జంతువులు ఉన్నాయి? ఏం చేస్తున్నాయి?
2. చిత్రంలోని సన్నివేశం గురించి మాట్లాడండి.
3. కుందేలు ప్రశ్నకు మీరైతే ఏం జవాబు చెబుతారు?

### కవి పరిచయం

**చింతా దీక్షితులు** (25.08.1891 – 25.08.1960)



కవి, కథకులు, విద్యావేత్త. తెలుగులో బాలసాహిత్యానికి తొలితరం మార్గదర్శకుల్లో ముఖ్యులు. గిరిజనులు, సంచార జాతుల గురించి తెలుగులో కథలు రాసిన తొలి రచయిత. 'ఏకాదశి', 'శబరి', 'వటీరావు కథలు', 'లక్కపిడతలు' ఆయన రచనలు. జానపద గేయాలు సేకరించారు.



https://amaravathiteacher.com

# పొడుపు - విడుపు



వేసవి సెలవుల్లో గిరి, సూరి వాళ్ళ మామయ్య గారి ఊరు వెళ్ళారు. రోజంతా సీతి, వెంకిలతో తోటలో సరదాగా గడిపారు. దీపాలు పెట్టే సమయానికి ఇంటికి వచ్చారు. అందరూ కలిసి భోజనం చేశారు. మామయ్య కుర్చీలో కూర్చొని దినపత్రిక చదవసాగాడు. సూరి అన్నయ్య గిరి వసారాలో చందమామ కథల పుస్తకాన్ని చదువుకుంటున్నాడు. సూరి, సీతి, వెంకి నడవలోని మంచం మీద పడుకున్నారు. వాళ్ళకు నిద్ర పట్టలేదు. వాళ్ళు ఇలా మాట్లాడుకోసాగారు.

AP SCERT

**సూరి** : సీతి, వెంకి నేనొక కథ చెబుతాను వింటారా!

**వెంకి** : ఏం కథ చెబుతావు?

**సీతి** : ఎప్పుడూ కథలేనా? ఇంకేమైనా చెప్పు.

**సూరి** : అయితే పొడుపు కథలు చెప్పుకుందామా?

**సీతి** : ఆ... ఆ... పొడుపు కథలే! చెప్పుకుందాం.

**వెంకి** : కథ చెబుతానన్నావు?

**సూరి** : ఇదీ కథ లాంటిదే. తమాషాగా ఉంటుంది. విను.

**సీతి** : అయితే పొడుపు కథను నేను మొదలుపెట్టనా?

**సూరి** : సరే ! మొదలుపెట్టు

**సీతి** : తీసే కొద్దీ పెరిగేదేమిటి?

**సూరి** : చెప్పనా! చెప్పనా?... నుయ్యి... అవునా?

**సీతి** : కాదు. నేను చెప్పనా...





https://amaravathiteacher.com

చెప్పేస్తున్నా... గొయ్యి

వెంకి : అవును గొయ్యే.

సూరి : ఆ! "నుయ్యి" మాత్రం పెరగదా ఏమిటి?

సీతి : సరే ఈసారి నువ్వు పొడుపు కథ పొడు, చూద్దాం.



సూరి : "వెండి గొలుసు వెయ్యడమే గాని, తియ్యలేము" ఏమిటో చెప్పుకో!

సీతి : ఏంటబ్బా!

వెంకి : నేను చెప్పనా?... హారం కదూ!...

సూరి : కాదు... నువ్వు చెప్పు సీతి.

సీతి : ఆ! గోడ కదూ!

సూరి : కాదు... కాదు... ముగ్గులు.

సీతి : అదెట్లా?

సూరి : ముగ్గును వెయ్యగలం గానీ, తియ్యగలవేమిటి? ముగ్గులు వెండి గొలుసుల్లా ఉంటాయి కదా!

సీతి : ఈసారి నేనొక పొడుపు కథ పొడవనా! నూరు చిలకలకు ఒకటే ముక్కు ... ఏమిటో చెప్పుకోండి?

వెంకి : ఉల్లిపాయ... కదూ!



సూరి : ఉల్లిపాయకు ముక్కు ఉంటుందా!

సీతి : నేనే చెబుతాను... పళ్ళ గుత్తి...

సూరి : పళ్ళ గుత్తి అయితే, ముక్కు ఏదమ్మా!

సీతి : పళ్ళ గుత్తిలో ఉండే కాడే ముక్కు.

వెంకి : ఈసారి నేనొక పొడుపు కథ పొడుస్తాను... మీరు విప్పండి. చూద్దాం.

సూరి : సరే! విప్పుతాం. పొడు.

వెంకి : పచ్చ చొక్కా వాడు చొక్కా విప్పుకొని నూతిలో పడ్డాడు – దీన్ని విప్పండి.

సీతి : జామ పండు కదూ!



సూరి : జామ పండు నూతిలో పడుతుందా! ఏమిటి?

సీతి : నూతి దగ్గర జామ చెట్టు ఉంటే పడదా?

వెంకి : సరే! నువ్వు చెప్పు సూరి!

సూరి : అది... అరటిపండు.

సీతి : అదెలా!

సూరి : అరటిపండు తొక్క తీస్తారు. నోట్లో వేసుకుంటారు.

సీతి : ఓహో! నోరు 'నుయ్యి' అన్నమాట.

వెంకి : అవును.

సూరి : నేను మరొక్కటి పొడుస్తాను. వినండి మరి... ఇంట్లో కలి... ఒంట్లో కలి... ఏమిటో చెప్పుకోండి.

AP SCERT



https://amaravathiteacher.com

వెంకి : ముందు నువ్వు ఒకటి విప్పు ... మిగతావి మేం చెబుతాం.

సూరి : ఇంట్లో కలి ... అంటే 'రోకలి'. ఇప్పుడు చెప్పుకోండి.

సీతి : ఒంట్లో కలి ... అంటే ఆకలి కదూ!

సూరి : సరే! సరే! బాగానే చెప్పారు. ఇప్పుడు మరో ఆట ఆడుకుందామా! గొలుసుకట్టు ఆట. ఇది ఇంకా బాగుంటుంది.

వెంకి : సరే! మొదలుపెట్టు.

సూరి : నేను ప్రశ్న వేస్తాను మీరు సమాధానం చెప్పాలి.

సీతి : సరే! అలాగే

సూరి : నువ్వు ఎక్కడికెళ్ళావు?
ఏటికి
ఏ ఏరు?
పాలేరు
ఏ పాలు
మేక పాలు
ఏ మేక?
కొమ్మేక.
ఏ కొమ్ము
................
................



ఇంతలో అమ్మ పడుకోమని కేకేసింది. ముగ్గురూ నిద్రలోకి జారుకున్నారు. పిల్లలూ! సూరి, సీతి, వెంకి ఆడిన గొలుసుకట్టు ఆటను మీరు కొనసాగించండి, మరి!

AP SCERT

**పదాలు - అర్థాలు**

| | | |
|---|---|---|
| నుయ్యి = బావి | ప్రారంభించు = మొదలుపెట్టు | ఏరు = నది |

**ఇవి చేయండి**

## వినడం - ఆలోచించి మాట్లాడటం

1. పాఠంలోని చిత్రాలలో ఎవరెవరు ఉన్నారో చెప్పండి.
2. ఈ పాఠంలోని సంభాషణలు ఎవరెవరి మధ్య జరిగాయో దేని గురించి జరిగాయో చెప్పండి.
3. మీ పెద్దల దగ్గర పొడుపు కథలు ఎప్పుడైనా విన్నారా? అవేమిటో చెప్పండి.
4. పాఠంలో అరటి పండు, జామపండు లాంటి పండ్లు ఉన్నాయి కదా. మీకు ఏయే పండ్లంటే ఇష్టమో చెప్పండి.



https://amaravathiteacher.com

## చదవడం - వ్యక్తపరచడం

**అ) పాఠం ఆధారంగా ఈ మాటలు ఎవరు ఎవరితో అన్నారో రాయండి.**

1. "ఎప్పుడూ కథలేనా! ఇంకేమైనా చెప్పు"

జ. ______________________________

2. "సరే! మొదలుపెట్టు."

జ. ______________________________

3. "ఆ! ఉల్లిపాయకదూ!"

జ. ______________________________

4. "ఓహో! నోరు 'నుయ్యి' అన్నమాట."

జ. ______________________________

**ఆ) కింది పొడుపు కథను చదవండి. సమాధానం గుర్తించండి.**

అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది, మా ఇంటికొచ్చింది, తైతక్కలాడింది. ( )

అ) చీపురు ఆ) కవ్వం ఇ) రోకలి ఈ) కట్టెలు

**ఇ) కింది కథను చదవండి. పొడుపుకు విడుపు చెప్పండి.**

కుందేలు, నక్కబావ పెండ్లికి బయలుదేరింది. దారిలో కుందేలుకు దాహం వేసింది. నీటిని వెతుకుతూ వాగు చేరింది. నీరు తాగబోయింది. ఇంతలో ఒక పులి వచ్చింది. "ఆగు! ఈ వాగు నాది! నువ్వు నీళ్ళు తాగాలంటే నా ప్రశ్నలకు జవాబులు చెప్పాలి. చెప్పలేకపోతే నిన్ను తిని నా ఆకలి తీర్చుకుంటాను" అంది. కుందేలు సరే అంది.



AP SCERT



https://amaravathiteacher.com













AP SCERT

ఇలా పులి అడిగిన అన్ని ప్రశ్నలకూ కుందేలు జవాబులు చెప్పింది. హాయిగా నీరు తాగి వెళ్ళిపోయింది.

**ఈ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కుందేలు ఎక్కడికి బయలుదేరింది?

జ. ______________________________

2. కుందేలు వాగు దగ్గరకు ఎందుకు వెళ్ళింది ?

జ. ______________________________



https://amaravathiteacher.com

3. పై కథలో పూర్ణవిరామానికి (.) ముందున్న పదాలు రాయండి.

జ. ______________________________

______________________________

4. పై కథలో ద్విత్వాక్షరాలున్న పదాలు రాయండి.

జ. ______________________________

______________________________



## పదజాలం



AP SCERT

**అ) కింది ఆధారాలను బట్టి 'లు' తో అంతమయ్యే పదాలు రాయండి. అలాంటివి మరికొన్ని తయారు చేయండి.**



1. వినడానికి ఉపయోగపడేవి ఉదా: [ చె ] [ వు ] లు
2. నిద్రలో వచ్చేవి [ ] [ ] లు
3. వేసవిలో వచ్చేవి [ ] [ ] లు
4. పక్షులకు ఉండేవి [ ] [ ] లు
5. పిల్లలకు ఇష్టమైనవి [ ] [ ] లు



**ఆ) కింది ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

**1. కింది వరుసలో సంబంధం లేని పదాన్ని గుర్తించండి. ( )**

అ) బెండకాయ ఆ) తోటకూర ఇ) గోంగూర ఈ) పాలకూర

**2. కింది పదాలలో ప్రాస పదాలను గుర్తించండి. ( )**

అ) చిలక–కలప ఆ) ఆవు–మేక ఇ) చినుకు–వర్షం ఈ) గెలుపు–తెలుపు



https://amaravathiteacher.com

## స్వీయరచన

**కింది ప్రశ్నలకి జవాబులు రాయండి.**

1. వేసవి సెలవుల్లో గిరి,సూరి ఎక్కడికి వెళ్లారు?
2. పాఠంలోని కింది పొడుపు కథలకు జవాబు రాయండి.

    అ) వెండి గొలుసు వేయడమే గాని తియ్యలేము.

    ఆ) నూరు చిలుకలకు ఒకటే ముక్కు.
3. ఈ పాఠంలో సంభాషణలు ఎవరెవరి మధ్య జరిగాయో రాయండి.
4. ఈ పాఠంలో పిల్లలు వేటి గురించి మాట్లాడుకున్నారు?
5. మీకు తెలిసిన కొన్ని పొడుపు కథలు రాయండి.
6. ఈ పాఠంలో పిల్లలు పొడుపు కథలు, గొలుసుకట్టు ఆటలు ఆడారుగదా! మీరు ఏయే ఆటలు ఆడతారో రాయండి.

## సృజనాత్మకత

**ఇ) కింది ఆధారాలతో పొడుపు కథలను తయారుచేయండి.**



నాలుగు కాళ్ళ జంతువును

తియ్యటి పాలూ ఇస్తాను

అంబా అంబా అంటాను

ఎవరిని? నేనెవరినీ?



పండ్లలో రాజును నేను

తియ్యగా ఉంటాను నేను

..........................................

ఎవరిని? నేనెవరినీ?

AP SCERT



https://amaravathiteacher.com





అందరికీ మామను నేను.........................

ఆకాశంలో........................................

..........................................................

..........................................................

..........................................................

..........................................................

..........................................................

..........................................................

## ప్రశంస

**మీరు మీ స్నేహితులు కలిసి పొడుపు కథలు, గొలుసుకట్టు ఆట ఆడండి. బాగా ఆడిన వారిని అభినందించండి.**

## భాషాంశాలు

**అ) కింది వాక్యాలు చదవండి. గీత గీసిన పదాలు గమనించండి.**

1. విజయ్ తెలివైన బాలుడు.
2. అతను మూడవ తరగతి చదువుతున్నాడు.

మొదటి వాక్యంలో 'విజయ్' నామవాచక పదం కదా !

రెండవ వాక్యంలో 'అతను' అనే పదాన్ని 'విజయ్' కి బదులుగా వాడారు.

ఇలా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను 'సర్వనామాలు' అంటారు.

అతడు, ఆమె, అది, మేము, నేను, వారు, వీరు మొదలైనవి "సర్వనామాలు"

AP SCERT



https://amaravathiteacher.com

ఆ) కింది పట్టికలోని సర్వనామాలను గుర్తించి రాయండి.

లత, అతను, ఆమె, వీరు,
రాజు, చిలుక, అది, చెట్టు, వారు,
ఇతను, మేము, వనజ, బడి, నేను,
నీవు, మనం

ఉదా॥ మనం

1. ______ 5. ______
2. ______ 6. ______
3. ______ 7. ______
4. ______ 8. ______

ఇ) కింది సర్వనామాలను గమనించండి.

| | |
|---|---|
| నేను | మేము/మనం |
| నీవు | మీరు |
| వాడు/ఆమె | వారు/వాళ్లు |
| వీడు/ఈమె | వీరు/వీళ్లు |
| అది | అవి |
| ఇది | ఇవి |

ఈ) కింది వాక్యంలో సర్వనామాన్ని గుర్తించండి. ( )

అతడు మూడవ తరగతి చదువుతున్నాడు.

అ) అతడు ఆ) మూడవ ఇ) తరగతి ఈ) చదువుతున్నాడు

ఉ) కింది వాక్యంలో గీత గీసిన పదం ఏ భాషా భాగానికి చెందుతుంది? ( )

ఆమె పాఠశాలకు వెళ్ళింది.

అ) నామవాచకం ఆ) సర్వనామం ఇ) ప్రశ్నార్థకం ఈ) ఆశ్చర్యార్థకం

AP SCERT



## ప్రాజెక్టు పని

పాఠంలో పొడుపు కథలు విన్నారు కదా! అలాంటి మరికొన్ని పొడుపు కథలను సేకరించి ప్రాజెక్టు తయారు చేయండి. ప్రదర్శించండి.



## దీనిని కూడా తెలుసుకోండి

### కృత్రిమ మేధస్సు

పిల్లలూ... కృత్రిమ మేధస్సు అంటే మనిషిలా ఆలోచించే, నేర్చుకునే, నిర్ణయం తీసుకునే ఇంటర్నెట్(A.I). ఉదా: గూగుల్ అసిస్టెంటు, సిరి, అలెక్సా, రోబోలు, కంప్యూటర్ ఆటలు మొదలైనవి. నేడు కృత్రిమ మేధస్సును విద్యా, వైద్య రంగాలతోపాటు బ్యాంకులు, వాహనాలు, మొబైల్ ఫోనులలో కూడా వినియోగిస్తున్నారు. ఇది మన పనిని సులభతరం, వేగవంతం చేసి సమయాన్ని ఆదా చేస్తుంది.



https://amaravathiteacher.com

 పాడుదాం.. 

# చందమామ



అందమైన చందమామ
అందరాని చందమామ
అమ్మా నా చేతిలోని
అద్దములో చిక్కినాడే ॥అందమైన॥

రెక్కలు నాకుంటేనా
ఒక్క ఎగురు ఎగిరిపోనా?
నెలవంకతో ఆటలాడి
నీ వాడికే తిరిగి రానా? ॥అందమైన॥

గున్నమావి కొమ్మలలో
సన్నజాజి రెమ్మలలో
నక్కినక్కి దొంగల్లే
నన్ను చూచి నవ్వినాడే ॥అందమైన॥

లెక్కలేని చుక్కలకీ
చక్రవర్తి చందమామ
నీలి నీలి మబ్బులలో
తేలిపోవు చందమామ ॥అందమైన॥

AP SCERT

### కవి పరిచయం

**నండూరి రామమోహనరావు** (24.4.1927 – 2.9.2011)



కవి, అనువాదకులు, గొప్ప భావుకులు. 'హరివిల్లు' ఆయన రచించిన బాలగేయాల సంపుటం. 'నరావతారం', 'విశ్వరూపం'ల ద్వారా విజ్ఞాన శాస్త్రాన్ని సులభశైలిలో పాఠకులకు పరిచయం చేశారు. 'విశ్వదర్శనం', 'అక్షరయాత్ర' వంటి రచనలతో పాటు మార్క్ట్వేయిన్ రచించిన 'టామ్ సాయర్', 'హకల్ బెరిఫిన్' వంటి అనువాదాలు కూడా చేశారు.



https://amaravathiteacher.com

చదువుదాం

# సమయస్ఫూర్తి

రజని, గోపి అనే ఇద్దరు పిల్లలు తోటలో ఆడుకుంటుండగా వారికి ఒక అందమైన సీసా దొరికింది. కుతూహలంతో వారు ఆ సీసా మూత తీయగానే, అందులో నుండి పొగలు వస్తూ ఒక పెద్ద భూతం బయటకు వచ్చింది. దానికి చాలా ఆకలిగా ఉందని, ఆ పిల్లలిద్దరినీ తినేస్తానని బెదిరించింది.



అప్పుడు తెలివైన రజని భయపడకుండా ఒక ఉపాయం ఆలోచించింది. భూతంతో ఇలా అంది: "మమ్మల్ని ఎలాగూ తింటావు కానీ, నువ్వు తెలివైన దానివో కాదో మాకు తెలియాలి. నేను అడిగే పొడుపు కథలకు సమాధానం చెబితేనే నువ్వు తెలివైన దానివి అని ఒప్పుకుంటాం." భూతం సరేనంది. రజని మూడు పొడుపు కథలు అడిగింది: "రాజావారి తోటలో రోజా పూలు... చూసేవారే కానీ కోసేవారు లేరు" "పళ్లెంలో పక్షి– ముక్కుతో ముత్యం కరుచుకొని తోకతో నీరు తాగుతుంది". "మా అమ్మ చీరను మడవలేరు". పాపం ఆ భూతం ఎంత ఆలోచించినా జవాబులు దొరకలేదు. తన అజ్ఞానానికి సిగ్గుపడి, తల గోక్కుంటూ అక్కడి నుండి పారిపోయింది.

అలా రజని తన సమయస్ఫూర్తితో అపాయాన్ని తప్పించింది."ఆ పొడుపు కథలకు సమాధానాలు చెప్పవా రజనీ!"అని అడిగాడు గోపి. రజని ఏం చెప్పిందో! ఊహించి చెప్పండి.

పిల్లలూ!ఆపద సమయంలో భయపడకుండా తెలివితో ఆలోచిస్తే ఎలాంటి సమస్యనైనా జయించవచ్చు అని ఈ కథ మనకు తెలుపుతుంది కదా!.

AP SCERT



https://amaravathiteacher.com

## నేనేమి నేర్చుకున్నాను?

1. కింది వాటిలో సంబంధం లేని పదాన్ని గుర్తించండి. ( )

అ) పాఠశాల ఆ) విద్యార్థి ఇ) ఉపాధ్యాయుడు ఈ) రెవిన్యూ అధికారి

2. కింది వాక్యంలో సంయుక్తాక్షర పదాన్ని గుర్తించండి.

నిన్న మామయ్య దినపత్రిక చదివాడు. ( )

అ) నిన్న ఆ) మామయ్య ఇ) దినపత్రిక ఈ) చదివాడు

3. కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ఆకాశంలో నల్లని మబ్బులు వస్తే వర్షం పడుతుంది. వర్షం పడినప్పుడు పిల్లలు కాగితం పడవలు చేసి నీటిలో వదులుతారు. వర్షం పడితే చెరువులు, బావులు నిండుతాయి. పంటలు బాగా పండుతాయి.

i. పై పేరా ఆధారంగా వర్షం పడకపోతే ఏమవుతుందో ఆలోచించి రాయండి.

______________________________

______________________________

ii. పిల్లలు పడవలు ఎప్పుడు వదులుతారు? ( )

అ) పిల్లలకు ఇష్టమైనప్పుడు ఆ) వర్షం పడినప్పుడు ఇ) తరగతి గదిలో ఈ) ప్రయోగశాలలో

4. పట్టికలోని అక్షరాలతో పదాలను రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| పొ | న్నె | క | ల్లు | తా |
| రు | త | ల | రా | త |
| గూ | ఆ | త్యా | శ | అ |
| రు | ల | మే | న | త్త |
| సా | యం | కా | లం | మ్మ |

1. ____________ 5. ____________
2. ____________ 6. ____________
3. ____________ 7. ____________
4. ____________ 8. ____________

5. మీకు తెలిసిన నాలుగు పొడుపు కథలను రాయండి.

______________ ______________

______________ ______________

6. పొడుపు కథలు మీకెందుకు ఇష్టమో వివరిస్తూ రాయండి.

______________________________

7. కింద ఇచ్చిన చిత్రాలను చూసి, వాటి లక్షణాలు ఆధారంగా సొంతంగా 'పొడుపుకథలు' తయారు చేయండి.

 ______________  ______________

AP SCERT



https://amaravathiteacher.com

# భావనా పటం

## 3 వ తరగతి

**CG.1** మౌఖిక భాష నైపుణ్యాలు పెంపొందించుకోవడం విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకొని అర్థవంతమైనవాక్యాలతో ఆలోచనాత్మకంగా సమగ్రంగా వ్యక్తీకరించడం

**1.తెలుగు తల్లి**
తెలుగు తల్లి గేయాన్ని అభినయంతో పాడగలరు.
**2.మర్యాద చేద్దాం**
హాస్య కథను సొంత మాటల్లో చెప్పగలరు.
**3.మంచి బాలుడు**
గేయాన్ని లయబద్ధంగా, అభినయంతో పాడగలరు.
గేయ సారాంశాన్ని సొంత మాటల్లో చెప్పగలరు.
**4.నా బాల్యం**
కథను అవగాహన చేసుకొని, సొంత మాటల్లో చెప్పగలరు.
**5.పొడుపు విడుపు**
సంభాషణలు చదివి ,పాత్రల గురించి సొంత మాటల్లో చెప్పగలరు.

**C.G.2** పరిచిత, అపరిచిత రచనలను చదివి అర్థం చేసుకోవడం, వ్యక్తపరచడం

**1.తెలుగు తల్లి**
గేయ సారాంశాన్ని చదివి సొంత మాటల్లో చెప్పగలరు.
**2.మర్యాద చేద్దాం**
పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు చెప్పగలరు.
**3.మంచి బాలుడు**
గేయసారంశాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు చెప్పగలరు.
**4.నా బాల్యం**
పాఠాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు చెప్పగలరు.
**5.పొడుపు విడుపు**
సంభాషణలు చదివి సొంత మాటల్లో వ్యక్తీకరించగలరు.

**C.G.3** అర్థంచేసుకున్న విషయాలు, అనుభవాలను వ్యక్తపరచడానికి సరళమైన అర్థవంతమైన వాక్యాలను రాయగల సామర్థ్యం

**1.తెలుగు తల్లి**
గేయ పాదాలను సొంతంగా పొడిగించి రాయగలరు.
**2.మర్యాద చేద్దాం**
విరామ చిహ్నాల వినియోగాన్ని తెలుసుకొని ఉపయోగించగలరు.
**3.మంచి బాలుడు**
భాషా భాగాలను రాయగలరు.
**4.నా బాల్యం**
నామవాచకాలను రాయగలరు.
**5.పొడుపు – విడుపు**
సర్వనామాలను రాయగలరు.

**C.G.5** చదవడంలో ఆసక్తి మరియు అభిరుచులను అభివృద్ధి చేయడం

**1.తెలుగు తల్లి**
తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకుంటారు.
**2.మర్యాద చేద్దాం**
గురుకులాల గురించి తెలుసుకుంటారు.
**3.మంచి బాలుడు**
సహానుభూతి... విలువల గురించి తెలుసుకుంటారు.
**4.నా బాల్యం**
లలిత కళల గురించి తెలుసుకుంటారు.
**5.పొడుపు విడుపు**
కృత్రిమ మేధస్సు గురించి తెలుసుకుంటారు.

**C.G.4** వివిధ పనుల ద్వారా ఇంటి, పాఠశాల అనుభవాల ద్వారా విస్తృతమైన పదసంపదను సంపాదించుట

**1.తెలుగు తల్లి**
గేయంలోని ప్రాస పదాలను గుర్తించి, వివిధ సందర్భాలలో వినియోగించగలరు.
**2.మర్యాద చేద్దాం**
పదాలకు అర్థాలు తెలుసుకొని కొత్త వాక్యాలు చెప్పగలరు, రాయగలరు.
**3.మంచి బాలుడు**
భాషాంశాలను తెలుసుకొని వినియోగించగలరు.
**4.నా బాల్యం**
పదాలతో పాటు వివిధ మాండలికాలను తెలుసుకొని వాటిని ఉపయోగించగలరు.
**5.పొడుపు విడుపు**
పొడుపు కథలను అర్థం చేసుకొని సొంతంగా విప్పగలరు.

AP SCERT



https://amaravathiteacher.com